



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 254 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 13 సెప్టెంబర్ 2025 | వెల : 2-00

## మట్టి మాయం..



### సహజ వనరుల దోపిడీనే లక్ష్యం.. రెచ్చిపోతున్న మాఫియా
### అధికారుల కళ్లకు రాజకీయ గంతలు.. పట్ట పగలే విచ్చల విడి దోపిడీ
### ప్రమాదంలో చెరువుల కరకట్టలు.. విద్యుత్ టవర్స్

గత వైసీపీ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందని గొంతు చించుకున్న ప్రస్తుత అధికారపార్టీ అదే తరహాలో సహజ, ప్రకృతి వనరుల దోపిడీకి తెరలేపిందనే చెప్పాలి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అధికారుల కళ్లకు రాజకీయ గంతలు కట్టి అక్రమ దోపిడీకి పాల్పడుతోందన్న చర్చ సాగుతోంది. అందినకాడికి ఉసుక, మట్టి, గ్రావెల లాటి సహజ వనరులను కొల్లగొట్టి కాసులు గడిస్తున్నట్లు ఆనవాళ్లు ప్రజల కళ్లముందుటే కనిపిస్తున్నా అధికారానికి తలొగ్గి అడ్డుకోలేని పరిస్థితి దాపరించిందిని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఈ దోపిడీ విదానాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో మచ్చుకగా పరిశీలిస్తే.. చెరువులు, కాలువల్లో ఇసుక, మట్టి లాంటి సహజ వనరులు మాయమౌతున్నాయి. విచ్చలవిడిగా ప్రైవేట్ వెంచర్లకు, ప్లాట్‌లకు తరలించి కొందరు సొమ్ము చేసుకునే క్రమంలో నిమగ్నమయ్యారనే చెప్పొచ్చు. అధికారుల కళ్ల ముందే ఈ దోపిడీ విధానం జోరుగా సాగుతున్నప్పటికీ తమకేమీ పట్టనట్టు అబ్బే.. మాకేం తెలియదు, మా దృష్టికి రాలేదు పరిశీలించి చర్యలు చేపడుతామని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. ఈ దోపిడీని అడ్డుకోవాల్సిన ఇరుగేషన్, రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల అధికారుల మౌనం వెనక భారీ ముగుపుల ఒప్పంద జరిగినట్టు కూడా మండల ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.

ఏర్పేడు/ శ్రీకాళహస్తి స్వర్ణసాగరం :

2



## లోక్‌సభలోనే వారసులెక్కువ!

- 543 మంది ఎంపీల్లో 31% మంది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబాలవారే!
- దేశంలోని అసెంబ్లీల్లో 20%, శాసన మండలిల్లో 22%
- ఏపీలో 8, తెలంగాణలో 11 మంది ఎంపీలు వారసులే
- పురుషుల కన్నా మహిళల్లోనే అధికం: ఏడీఆర్ నివేదిక
- జాతీయ పార్టీల్లో కాంగ్రెసలో వారసులెక్కువని వెల్లడి

2


## నాలుగోసారి నరేంద్రమోదీనే



- అమరావతి రైతులకు అన్యాయం జరగనివ్వను.. అమరావతి అనేది నిరంతర అభివృద్ధి
- హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా మహానగరంగా మారుతుంది
- గుంటూరు-విజయవాడ-తెనాలి-గ్రామాలు కలిస్తేనే అమరావతి మహానగరం అవుతుంది
- మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని చెబుతున్నారు
- మేం ప్రైవేట్ వారికి అప్పజెప్పడం లేదు... పీపీపీ పద్దతినే నిర్మాణం చేపడుతున్నాం
- ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు... నిర్వహణ ప్రభుత్వానిదే

అమరావతి, స్వర్ణసాగరం

రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగనివ్వనని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం విజయవాడ శివారులోని ఒక కన్వెన్షన్ హాల్‌లో వే2న్యూస్ సంస్థ నిర్వహించిన కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో మొత్తం ప్రైవేట్ భూములే. హైటెక్ సిటి రాకముందు హైదరాబాద్ ఎకరం రూ.లక్ష ఉండేది.. ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, అభివద్ధితో భూమి విలువ పెరుగుతుంది. అమరావతి అభివద్ధి అనేది కంటిన్యూగా ఉంటుంది. అభివద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే... అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా మహానగరంగా మారుతుంది. గుంటూరు -విజయవాడ - తెనాలి -గ్రామాలు కలిస్తేనే మహానగరంగా మారుతుంది. - మిగతా3లో



## సుప్రీం ఆవరణలో ఫొటోలపై నిషేధం

- బెయిల్ పిటిషన్లపై 2 నెలల్లోనే నిర్ణయం
- బాణసంచాపై నిషేధం ఢిల్లీకే పరిమితం ఎందుకు?
- జాతీయ విధానం ఉండాలి కదా?
- కేంద్రానికి సుప్రీంకోర్టు ప్రశ్నలు



## 5 రాష్ట్రాల్లో మోదీ పర్యటన

నేటి నుంచి మూడు రోజులు బిజీబిజీ

అల్లర్ల తర్వాత తొలిసారిగా మణిపూర్‌కు

2

## సమాజానికి కళలు చాలా అవసరం

- లేకపోతే మనుషుల్లో హింస పెరుగుతుంది: పవన్
- ఢిల్లీలో 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా' సందర్శన
- ఏపీలో ఎన్ఎసడీ క్యాంపస్ ఏర్పాటుకు కృషి చేస్తానని వెల్లడి



న్యూఢిల్లీ, స్వర్ణసాగరం

సమాజంలో కళలు(ఫైన్ ఆర్ట్స్) లేకపోతే మనుషుల్లో హింసా ప్రవృతి పెరిగిపోతుందని, సమాజం విచ్ఛిన్నం అవుతుందని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి కళలు కచ్చితంగా అవసరమని అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి పవన్ కల్యాణ్ హాజరయ్యారు. అనంతరం నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎసడీ)ను సందర్శించారు. స్కూల్ డైరెక్టర్ చిత్తరంజన్ త్రిపాఠితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. స్కూల్ పరిధిలోని బుక్‌స్టాల్‌ను సందర్శించి రూ.36 వేల విలువైన 77 పుస్తకాలను పవన్ కొనుగోలు చేశారు. అనంతరం ఫైన్ ఆర్ట్స్ విద్యార్థు లు ప్రదర్శించిన నాటకాన్ని వీక్షించారు. విద్యార్థుల నటన కౌశలానికి మంత్రముగ్ధులైన పవన్.. వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మీడియా తో పవన్ మాట్లాడుతూ.. ఏపీలో ఎన్ఎసడీ క్యాంపస్ ఏర్పాటుకు కృషి చేస్తానని, దీనికి అవసరమైన భూమి గురించి - మిగతా3లో



## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, తెలుగు రాష్ట్రాల గవర్నర్లు
ఉప రాష్ట్రపతిగా సి.పి.రాధాకృష్ణన్‌తో ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి

- ఇటీవలి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై గెలుపు
- మహారాష్ట్ర గవర్నర్ పదవికి నిన్ననే రాజీనామా
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి కీలక పదవికి ఎంపిక

న్యూఢిల్లీ, స్వర్ణసాగరం

భారత దేశపు 15వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేశారు. శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో - మిగతా2లో


మీ కలం - సామాజిక్ళ్ బలం
RNI No : APTEL/2020/1396
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# లోక్‌సభలోనే వారసులెక్కువ!

న్యూఢిల్లీ

దేశవ్యాప్తంగా శాసనసభల్లోకన్నా లోక్‌సభలోనే వారసుల సంఖ్య అధికంగా ఉందని, దేశంలో వారసత్వ రాజకీయాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) తెలిపింది. 543 మంది లోక్‌సభ ఎంపీల్లో 167 మందికి.. అంటే, 31 శాతం మందికి వారసత్వ నేపథ్యం ఉండగా, 224 మంది రాజ్యసభ ఎంపీల్లో 47 మందికి (21 శాతం) వారసత్వ నేపథ్యం ఉన్నదని వెల్లడించింది. ఈ మేరకు ఏడీఆర్ శుక్రవారం ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం.. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో 20% మంది ఎమ్మెల్యేలకు, శాసనమండలిల్లో 22% మంది ఎమ్మెల్సీలకు కుటుంబ వారసత్వం ఉంది. రాష్ట్రాలవారీగా చూస్తే ఉత్తరప్రదేశ్‌లోనే అత్యధికంగా వారసులు ఉన్నారు. ఆ రాష్ట్రానికి చెందిన 604 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల్లో 141 మంది వారసులే. యూపీ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (129 మంది), బిహార్ (96 మంది), కర్ణాటక (94 మంది) ఉన్నాయి. వారసుల విషయంలో తెలంగాణ 9వస్థానంలో ఉంది. తెలంగాణలో 176 మంది చట్టసభల సభ్యుల్లో 43 మంది (24%) రాజకీయ కుటుంబాల నుంచి వచ్చారు. 11 మంది ఎంపీలు వారసత్వ నేపథ్యం నుంచే వచ్చారు. వారిలో గడ్డం వంశీకృష్ణ, సురేష్ షెట్కార్, జీ నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అసదుద్దీన్ ఒవైసీ, ఆర్ రఘురాం రెడ్డి, మల్లు రవి, కె రఘువీర్, ధర్మపురి అర్వింద్, డీకే అరుణ, కడియం కావ్య ఉన్నారు. ఈ జాబితాలో ఐదవ స్థానంలో ఉన్న ఏపీలో మొత్తం 255 మంది చట్టసభల సభ్యులు ఉండగా.. వారిలో 86 మంది (34%) వారసులేనని ఏడీఆర్ తేల్చింది. ఏపీకి చెందిన లోక్‌సభ ఎంపీల్లో ఎనిమిది మందికి రాజకీయ వారసత్వం ఉంది. వారిలో జీఎం హరీశ్, అవినాశ్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, పుట్టా మహేష్ కుమార్, కేశినేని శివనాథ్, బైరెడ్డి శబరి, దగ్గుబాటి పురంధేశ్వరి ఉన్నారు.



కాగా, దేశవ్యాప్తంగా చట్టసభల సభ్యుల్లో వారసత్వ నేపథ్యం నుంచి వచ్చిన వారిలో మహిళలే ఎక్కువగా ఉండడం గమనార్హం. మొత్తం 4,665 మంది పురుష ప్రజాప్రతినిధుల్లో 856 మందికి (18%) వారసత్వ నేపథ్యం ఉంటే, 539 మంది మహిళా ప్రజాప్రతినిధుల్లో 251 మంది (47%) రాజకీయ కుటుంబాల నుంచి వచ్చిన వారు. దాదాపు అన్ని రాష్ట్రాల్లో వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన స్త్రీలు ఉన్నారని, వీరిలో అత్యధిక శాతం అంటే 69% మంది మహిళలు మహారాష్ట్రలో ఉన్నారని ఏడీఆర్ తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కూడా ప్రజాప్రతినిధుల్లో 69 శాతం మహిళలు వారసులు అయితే, పురుషుల్లో 29% మంది మాత్రమే వారసత్వ నేపథ్యం ఉన్నవారు. తెలంగాణలో 64% మంది మహిళలు, 21% మంది పురుషులు వారసులేనని ఏడీఆర్ పేర్కొంది.

**కాంగ్రెసలో అత్యధికం**

పార్టీల వారీగా చూస్తే.. కాంగ్రెసలోనే అత్యధికంగా రాజకీయ వారసులు ఉన్నారు. జాతీయ పార్టీల్లోని మొత్తం 3,214 మంది ప్రజాప్రతినిధుల్లో కాంగ్రెసలో 32%, బీజేపీలో 18% మంది వారసత్వ నేపథ్యం నుంచి వచ్చినవారని ఏడీఆర్ వెల్లడించింది. ప్రాంతీయ పార్టీల్లోని 1809 మంది సిట్టింగ్ ప్రజాప్రతినిధుల్లో 406 మందికి వారసత్వ నేపథ్యం ఉంది. వైఎస్సార్‌సీపీలో 38 శాతం మంది, తెలుగుదేశంలో 36 శాతం మంది వారసులే. బీఆర్ఎసలోని 52 మంది ప్రజాప్రతినిధుల్లో 10 మందికి వారసత్వ నేపథ్యం ఉన్నదని ఏడీఆర్ పేర్కొంది.

# మట్టి మాయం..

-**మొదటిపేజీ తరువాయి**

**విద్యుత్ టవర్స్.. కరకట్టలకు ముప్పు... అధికారుల నిర్లక్ష్యం**

చిందేపల్లిలో 220 కెవి, 400 కేవీ మరియు 132 కేవీ లాంటి విద్యుత్ ట్రాన్స్మిషన్ గ్రిడ్‌లు గతంలో వెలిసాయి. ఈ క్రమంలో ఏర్పేడు మండల వ్యాప్తంగా హై వోల్టేజి టవర్స్ భారీ సంఖ్యలోనే పుట్టుకొచ్చాయి. ఈ విద్యుత్ టవర్స్ ద్వారా సుదూర ప్రాంతాలకు ఎనర్జీని సరఫరా చేయడం జరుగుతుంది. 6 నుండి 12 కరెంట్ తీగల ద్వారా సరఫరా చేసే విధంగా నిర్మించబడ్డాయి. 132 కేవీలో 18-25 మీటర్లు, 220 కేవీలో 25-35 మీటర్లు, 400 కేవీలో 35-50 మీటర్లు కంటే ఎక్కువ ఎత్తైన స్తంభాలను ఏర్పాటు చేస్తుంటారు. వీటిని భద్రతా దృష్ట్యా సంబంధిత అధికారులు నిర్ణీత సమయంలో వీటిని పర్యవేక్షిస్తుంటారు. కానీ మండలంలో కొన్నిచోట్ల వెలసిన పవర్ టవర్స్‌కి ముప్పు కలిగించి అనధికారికంగా, అక్రమంగా భారీ వాహనాలతో పట్టపగలే చుట్టూ మట్టిని తోడేస్తున్నా.. ఏపీ ట్రాన్స్కో అధికారుల పర్యవేక్షణకు కరువైందనే చెప్పొచ్చు. విద్యుత్ టవర్స్‌కి చుట్టుపక్కల మట్టిని తరలించడంతో రాబోవు వర్షాకాలంలో మరింత నీరు చేరి చౌడు నేల కృంగి టవర్ క్రింద పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా చెరువు కరకట్టల అంచుకు మట్టిని తోడేయడంతో వర్షా కాలం కరకట్టలు కూడా తెగిపెయే ప్రమాదం ఉంది. గత ప్రభుత్వ హయాంలో అడ్డు ఆపు లేకుండా రాజకీయ అండతో కోబాక మిట్ట గుంట చెరువులో బావులు తలపించేలా మట్టిని తరలించారని, ప్రస్తుతం కొందరు అధికార పార్టీ అండతో అదే తంతుని కొనసాగిస్తున్నారని దీనికి తోడుగా అక్రమ మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**మట్టికి భలే గిరాకీ...**

మండలంలో ఐఐటి, ఐజర్ విశ్వవిద్యాలయాలు, స్థూల సూక్ష్మ పరిశ్రమలు, జాతీయ రహదారులు, విమానాశ్రయం, టోల్ ప్లాజాలు వంటివి ఏర్పడడంతో భూమికి రెక్కలొచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంది. దీంతో కార్పొరేట్ సంస్థలు చొరబడి కమర్షియల్ ప్లాట్లు, వెంచర్ల నిర్మాణాలు ఎక్కువగా చేపట్టడంతో అక్రమ మాఫియా ఏర్పడి చెరువులు, కలజులోని మట్టి, ఇసుకను తోడేస్తున్నారు. కొందరు పరిమిషన్ తీసుకునేది గోరంత త్రవేది కొండంత ని విమర్శిస్తున్నారు.


**మా పర్మిషన్ తీసుకోలేదు**

**జయకుమార్, ఇరిగేషన్ ఏఇ, ఏర్పేడు**

మా దగ్గర నుంచి ఎటువంటి పర్మిషన్ తీసుకోలేదు. ఈ సంఘటనపై మా దృష్టికి రాలేదు. మండలంలో అక్రమంగా చెరువుల నుండి మట్టిని తరలిస్తే తగు చర్యలు తీసుకోబడతాయి.



భారీ వాహనాలతో ప్రైవేటు వెంచర్లకు తరలిస్తున్న మట్టి



చెరువుల్లో కరకట్టలు.. విద్యుత్ టవర్సుకు ప్రమాదకర తవ్వకాలు

**మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- ఎం.భార్గవి, తాసిల్దార్, ఏర్పేడు**

మేము ఎవరికీ పర్మిషన్ ఇవ్వలేదు. ఈ సంఘటనపై మా దృష్టికి రాలేదు. ఏర్పేడు మండలంలో ఎవరైనా సహజ వనరులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు. మట్టి అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తులో జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటాం.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

-**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు, కేంద్ర మంత్రులు పలువురు ఎన్డీయే కూటమి సీఎంలు, మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, జగ్దీప్ ధన్‌ఖడ్ సహా మాజీ ఉపరాష్ట్రపతులూ పాల్గొన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈ నెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. ఓటమి తర్వాత జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్ను స్వామి రాధాకృష్ణన్. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆయన జన్మించారు. కాంగ్రెస్ సానుభూతిపరులైన వ్యవసాయ కుటుంబంలో ఈయన జన్మించారు. పదహారో ఏట నుంచి ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్‌లతో కలిసి పనిచేశారు. సామాజికంగా, ఆర్థికంగా బలమైన కొంగు వెల్లాలర్ (గౌండర్) సామాజికవర్గం నుంచి వచ్చిన ఆయన బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేశారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులోని కోయంబత్తూరు స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. 1999 ఎన్నికల్లో అక్కడినుంచే నెగ్గారు. వాజ్‌పేయీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే 2000లో రాధాకృష్ణన్ కేంద్రమంత్రి కావాల్సి ఉంది. మరో సీనియర్ నేత పొన్ రాధాకృష్ణన్ అప్పట్లో ఆ అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. ఇద్దరి పేర్లూ ఒకటే కావడంతో అలాంటి పొరపాటు జరిగిందని చెబుతారు. చిన్న వయసులోనే ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులైన రాధాకృష్ణన్, తన 16వ ఏటనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. తమిళనాడు బీజేపీలో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తిం చారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తన అనుచరులు ఆయన్ను 'తమిళనాడు మోదీ' అని పిలుచుకుంటారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన జార?ండ్ గవర్నర్‌గా, తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ సేవలు అందించారు. ఇక.. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా పనిచేశారు. 2004 నుంచి 2007 వరకు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014, 2019 ఎన్నికల్లో ఓడిపోయారు. అయినప్పటికీ పార్టీలో 'తమిళనాడు మోదీ'గా ఈయన పేరుపొందారు. ఆపై.. రాధాకృష్ణన్ 2023 ఫిబ్రవరి 12న జార?ండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. కొన్నాళ్లు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. 2024 జులై 27 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా ఉండి.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో నెగ్గడంతో ఆ హోదాకు రాజీనామా చేశారు. సర్వే పల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకటరామన్‌ల తర్వాత తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి పీఠాన్ని అధిరోహించిన మూడోవ్యక్తిగా, దక్షిణాది నుంచి ఏడో వ్యక్తిగా రికార్డులకెక్కారు. ఉపరాష్ట్రప తిగా ఆయన పదవీకాలం 2030 వరకు ఉంటుంది.

## 5 రాష్ట్రాల్లో మోదీ పర్యటన

న్యూఢిల్లీ

ప్రధాని మోదీ మణిపూర్ సహా ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. శనివారం నుంచి సోమవారం వరకు మిజోరం, మణిపూర్, అసోం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లో పర్యటిస్తారని, రూ.71,850 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని ప్రధాని కార్యాలయం(పీఎంవో) శుక్రవారం వెల్లడించింది. మణిపూర్‌లో 2023 మేలో జాతుల మధ్య వైరంతో హింస చెలరేగిన తర్వాత ప్రధాని మోదీ ఆ రాష్ట్రంలో పర్యటించనుండడం ఇదే తొలిసారి. మూడు రోజుల పర్యటనలో భాగంగా మోదీ తొలుత శనివారం మిజోరం వెళ్లనున్నారు. ఐజ్వాల్‌లో ఉదయం రూ.9 వేల కోట్ల విలువైన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. అక్కడి నుంచి మణిపూర్ చేరుకొని.. చురచాంద్‌పూర్‌లో మధ్యాహ్నం రూ.7,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. తర్వాత రాజధాని ఇంఫాల్‌లో రూ.1,200 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. అక్కడ బహిరంగ సభలో పాల్గొన్న తర్వాత అసోం వెళ్తారు. సాయంత్రం గువాహటిలో జరిగే భారతరత్న భూపేన్ హజారికా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. 14వ తేదీన ప్రధాని మోదీ అసోంలో రూ.18,530 కోట్ల కీలకమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. తర్వాత అస్సాం బయో-ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్ రిఫైనరీ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. 15న పశ్చిమబెంగాల్‌లో ప్రధాని పర్యటించి, కోల్‌కతాలో జరిగే 16వ కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025ను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత బిహార్ వెళ్లి.. పూర్ణియా విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం పూర్ణియాలో దాదాపు రూ.36 వేల కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

# ఈశాన్యాన వెలుగు రేఖ!

**మిజోరంలో ఇంజనీరింగ్ అద్భుతం.. కొండలు, లోయల గుండా రైల్వేలైన్ నిర్మాణం**

**రాజధాని ఐజ్వాల్‌కు ఇక రైళ్ల పరుగు.. బైరాబి-సాయ్‌రంగ్ లైన్‌కు నేడు ప్రధాని ప్రారంభం**



ఆకాశానికి నిచ్చెన వేస్తున్నట్టు అంతెత్తు పిల్లర్.. అది కూడా మామూలుగా కాదు.. అత్యంత ఎత్తైన రాతి కట్టడం కుతుబ్‌మినార్ (72 మీటర్లు) కంటే మరో 42 మీటర్లు ఎత్తున్న 114 మీటర్ల అతి భారీ పిల్లర్.. దానిపై ఇంజనీరింగ్ నైపుణ్యానికి అద్దం పట్టే ఇనుప బ్రిడ్జి.. కిందికి చూస్తే కళ్లు తిరిగే లోయ.. దాటి కాస్త ముందుకెళితే మరికొన్ని భారీ వరుస బ్రిడ్జిలు.. ఒక దాని వెంట ఒకటిగా వచ్చే పొడవాటి టన్నెళ్లు.. ఈశాన్య భారతాన సరికొత్త వెలుగురేఖలా పేర్కొనదగ్గ బైరాబి-సాయ్‌రంగ్ రైల్వే లైన్‌పై వెళుతున్నప్పుడు కనిపించే అద్భుతాలివి.. మిజోరం రాజధాని ఐజ్వాల్‌కు రైల్ కనెక్టివిటీ కోసం నిర్మించిన ఈ లైన్‌ను ప్రధాని మోదీ శనివారం స్వయంగా ప్రారంభించబోతున్నారు.

ఐజ్వాల్.. మిజోరం రాజధాని. ఎటు చూసినా పచ్చని అడవులతో నిండిన కొండలు. అగాధాలను తలపించే లోయలు. ఆ లోయల్లో జలజల పారే నీటి హొయలు. ప్రతి కొండ అంచున ప్రజల ఆవాసం. చదునైన ప్రాంతం ఉన్నా లేకున్నా, ప్రకృతి సవాళ్లకు ఎదురీదే రీతిలో లోయలోకి ఎప్పుడు జారిపోతాయో అనేలా నిర్మించిన ఇళ్లు. 20-25 అడుగుల లోతు నుంచి వేసిన కాంక్రీట్ పిల్లర్లు లేదా పొడవాటి వెదురు దుంగలతో నిర్మించిన ఇళ్లే ఆవాసం. కొండ అంచుకు, ఆ ఇళ్లకు మధ్య నుంచి వేసిన రోడ్లే ప్రయాణ మార్గాలు. ఇన్ని ప్రకృతి సవాళ్ల మధ్య జీవనం సాగించే ఐజ్వాల్ వాసుల జీవితాల్లో సరికొత్త వెలుగు రేఖ బైరాబి-సాయ్‌రంగ్ రైల్వే లైను. ఇళ్లు, రోడ్లు నిర్మించడమే సవాల్‌గా ఉండే మిజోరం లో నిర్మించిన 51.38 కిలోమీటర్ల ఈ లైను ఒక ఇంజనీరింగ్ అద్భుతమనే చెప్పాలి.

**11 ఏళ్ల సుదీర్ఘ యజ్ఞం**

అన్ని రాష్ట్రాల రాజధానులనూ రైల్ నెట్‌వర్క్‌తో కలపాలన్న లక్ష్యంలో భాగంగా మిజోరం రాజధాని ఐజ్వాల్‌కు రైల్వే లైన్ వేసే ప్రాజెక్టుకు ప్రధాని మోదీ 2014లో శంకుస్థాపన చేశారు. అప్పటిదాకా మిజోరంలోని బైరాబి వరకు మాత్రమే రైల్వే లైను ఉండేది. అసోం సరిహద్దుకు సమీపంలోని ఈ స్టేషన్ వరకు లైన్ ఉన్నప్పటికీ మిజోరం ప్రజలకు పెద్దగా ఉపయోగం లేదనే చెప్పాలి. అందుకే రాజధాని ఐజ్వాల్‌ను కలిపే లక్ష్యంతో ఈ బైరాబి నుంచి ఐజ్వాల్ పక్కనుండే సాయ్‌రంగ్‌కు లైన్ వేసే యజ్ఞాన్ని తలపెట్టారు. కానీ ఈ మార్గం పొడవునా ఎత్తైన కొండలు, భారీ లోయలే ఉన్నాయి. వాటన్నింటి మధ్య నుంచి ఎత్తుపల్లాల్లేకుండా సమాంతరంగా రైల్వే లైన్ నిర్మించడమంటే ఎన్నో వ్యయ ప్రయాసలతో కూడుకున్న పనే. రూ.5 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయ్యే సరికి రూ.8 వేల కోట్లకు పైగా ఖర్చయ్యింది.

**ఎన్నెన్నో సవాళ్లు!**

మైదాన ప్రాంతంలో ఓ కొత్త రైల్వే లైను నిర్మించడానికే ఏళ్లకు ఏళ్లు పట్టడం మనం చూస్తుంటాం. అలాంటిది పూర్తిగా కొండలు, లోయలతో నిండి ఉన్న ప్రాంతంలో ప్రాజెక్టు అంటే ఇక చెప్పేదేముంది. కొండలను తొలిచి టన్నెల్స్ నిర్మించి, వందల అడుగుల లోతున్న లోయల నుంచి పిల్లర్స్ వేసి భారీ గర్డర్స్‌తో బ్రిడ్జిలు కడితే గానీ ముందుకు సాగని ప్రాజెక్టు ఇది. పైగా మిజోరంలో ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు వర్షాలు పడుతూనే ఉంటాయి. అంటే ఏడాదిలో నవంబరు నుంచి మార్చి వరకు 5 నెలలు మాత్రమే పనులు సాగేవి. ఇక వంతెనలు, టన్నెల్స్ నిర్మించాలంటే భారీ యంత్ర సామగ్రిని తరలించాలి. ఇది మరో సవాల్. వాటి తరలింపు కోసం ఏకంగా 200 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించాల్సి వచ్చింది. ఈ భారీ ప్రాజెక్టుకు ఇసుక, కంకరతో సహా దాదాపు నిర్మాణ సామగ్రి మొత్తాన్ని అసోం, పశ్చిమ బెంగాల్, బిహార్, జార?ండ్ తదితర రాష్ట్రాల నుంచి తరలించాల్సి రావడం మరో సవాల్.

**ఇంజనీరింగ్ అద్భుతం!**

బైరాబి-సాయ్‌రంగ్ లైన్ మొత్తం పొడవులో 54% మేర బ్రిడ్జిలు, టన్నెల్సే ఉంటాయంటే ఇదెంత కష్టసాధ్యమైన ప్రాజెక్టు అనేది అర్థం చేసుకోవచ్చు. చిన్నవాటిని పక్కనపెట్టినా 55 ఎత్తైన బ్రిడ్జిలు కట్టారు. మరీ ముఖ్యంగా ఈ కొండ అంచు నుంచి ఆ కొండ అంచుకు మధ్యలో ఉన్న లోయ మీదుగా బ్రిడ్జిలు వేయడానికి దాదాపు ఆరుచోట్ల అతి ఎత్తైన పిల్లర్లు వేయాల్సి వచ్చింది. 70 మీటర్ల నుంచి 114 మీటర్ల ఎత్తున్న పిల్లర్లు నిర్మించి, వాటిని కలుపుతూ ఇనుప గర్డర్లతో వేసిన ఆ బ్రిడ్జిలను చూస్తే ఇంజనీర్ల శ్రమ కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. అన్నిటికంటే ఎత్తైన 144వ నంబరు బ్రిడ్జి సాయ్‌రంగ్ స్టేషన్‌కు సమీపంలోనే ఉంది. మొత్తం 5 పిల్లర్లు ఉండగా, ఒక దాని ఎత్తు 114 మీటర్లు (374 అడుగులు). దేశంలోని రైల్వే ప్రాజెక్టుల్లో నిర్మించిన అతి ఎత్తైన పిల్లర్లలో ఇది రెండవది. మణిపూర్‌లో ఉన్న అతి భారీ పిల్లర్ ఎత్తు 141 మీటర్లు. ఇక కొండలను తొలుస్తూ వేసిన టన్నెల్స్ పొడవు మొత్తం లైన్‌లో 31 శాతం.

**మారనున్న ముఖచిత్రం!**

బైరాబి-సాయ్‌రంగ్ రైల్వే లైన్‌ను ఐజ్వాల్‌కు గేమ్ చేంజర్‌గా భావిస్తున్నారు. రాజధానికి రైల్ కనెక్టివిటీ ఏర్పడటంతో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కనుంది. ముఖ్యంగా సరుకు రవాణా పెరగడంతో నిత్యావసరాల ధరలు తగ్గి ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుంది. అలాగే మిజోరంలో విరివిగా లభించే అటవీ ఉత్పత్తులకు, ఉద్యాన ఉత్పత్తులకు, అక్కడ తయారయ్యే కళాకృతులకు బయటి మార్కెట్లు అందుబాటులోకి వస్తాయి. ఈ లైన్‌ను శనివారం ప్రధాని మోదీ ప్రారంభించగానే ఏకంగా ఢిల్లీకి కూడా రాజధాని ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రావడం మిజోరం యువత ఉద్యోగావకాశాలను పెంచే అంశమే. ఇక పచ్చటి అందాలతో అలరారుతూ, ఏడాదిలో అత్యధిక కాలం జల్లులు పడుతుండే మిజోరంలో పర్యాటకం కొత్త పుంతలు తొక్కేందుకూ మార్గం సుగమమవుతుంది. తెలుగు రాష్ట్రాలతో సహా దేశంలోని పలు ప్రాంతాల పర్యాటకులు ఇకపై ఐజ్వాల్‌నూ తమ పర్యాటక గమ్యంగా ఎంచుకునే అవకాశముంది.

# నాలుగోసారి నరేంద్రమోదీనే

-మొదటిపేజీ తరువాయి

భూములిచ్చిన వారిని ఆదుకుంటాం... విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివద్ధి చేస్తాం. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది.. అవసరమైన మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివద్ధి చేస్తాం. క్వాంటం వ్యాలీకి శ్రీకారం చుట్టాం... క్వాంటం కంప్యూటింగ్ కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టడానికి పలు సంస్థలు ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి... ఇంకొన్ని రాబోతున్నాయి. ఒకప్పుడు రాయలసీమలో 10 ఏళ్లల్లో 8 ఏళ్లు కరవు ఉండేది. ట్యాంకర్లల్లో నీళ్లు తీసుకెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేది. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం... కానీ నీళ్లను ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారింది. కోస్తా జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో టాప్ పొజిషన్లో ఉంది. హార్టికల్చర్ సాగు వల్లే ఇది సాధ్యం. నీళ్లు లేకపోయినా ఫర్వాలేదు.. రోడ్లు లేకపోయినా ఫర్వాలేదంటే... మనం ఇక్కడే ఉంటాం. పైగా వధా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని చెబుతున్నాం. పెద్ద పెద్ద సంస్థలన్నీ సొంత డబ్బులతో పెడుతున్నారా...? బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చుకుంటున్నారు... పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వం కూడా అదే తరహాలో ప్రాజెక్టులు చేపడుతోంది. చిన్న చిన్న విషయాల్లో ఆలోచనలతోనే ఆపేస్తే ఇక్కడితోనే ఆగిపోతాం. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారు. మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని చెబుతున్నారు. మేం ప్రైవేట్ వారికి అప్పజెప్పడం లేదు... పీపీపీ పద్ధతినే నిర్మాణం చేపడుతున్నాం... ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు... నిర్వహణ ప్రభుత్వానిదే. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత మా ప్రభుత్వానిది. ఏదో బెదిరింపులు చేస్తే బెదిరిపోయే పరిస్థితి రాదని సీఎం వెల్లడించారు.

**భారత ప్రధానిగా నాలుగోసారి నరేంద్రమోదీనే: సీఎం చంద్రబాబు**

భారతదేశానికి నాలుగోసారి ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగుతాయని ఆయన అన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.

వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. '1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు' అని చంద్రబాబు తేల్చి చెప్పారు.

ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. '20-25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నా' అని చంద్రబాబు వెల్లడించారు.

ఏ ఏడాదికి ఆ ఏడాది ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపిన చంద్రబాబు.. ఈ సంవత్సరం డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగామని చెప్పారు. '2028-29 నాటికి రూ.29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం.. 2029-2034 నాటికి రూ.57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు ఉన్నాయి. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది' అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985కి సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. '2029-2034 నాటికి తలసరి ఆదాయం రూ. 10,55,000కి సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు.. నిర్దిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. మెగా డ్రీమ్స్ ఉండాలి.. సంకల్పం ఉండాలి.. అప్పుడు సాధ్యమే' అని చంద్రబాబు అన్నారు. విజన్-2020 డాక్యుమెంట్ సాకారమయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదని చంద్రబాబు అన్నారు.' భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా చేయాల్సిన అవసరం ఉంటుంది. 'సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం.. అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు ముఖ్యమే కానీ.. సమాజం గురించి కూడా ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు.. విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు' అని చంద్రబాబు అన్నారు.

# నేతన్నలకు రూ. 2 కోట్ల ఆప్కో బకాయిల చెల్లింపు

అమరావతి

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేతన్నలకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. తాజాగా చేనేతలకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఆప్కో ద్వారా నేతన్నలకు పడిన బకాయిల్లో 20 శాతం మేర చెల్లించాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు రూ.2,00,32,615.41లను ఆప్కో అధికారులు శుక్రవారం విడుదల చేశారు. 2024 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన సీఎం చంద్రబాబునాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేత పరిశ్రమ అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించింది. నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చింది. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాలు పెంచేలా జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో చేనేత బజార్లు నిర్వహిస్తోంది. టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తోనూ ఒప్పందం చేసుకుంది. 93 వేల చేనేత కుటుంబాలుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 11,488 మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తోంది. 50 ఏళ్లు నిండిన 92,724 మంది చేనేతలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోంది. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. ఆప్కోకు వస్త్రాలు విక్రయించే నేతన్నలకు అయిదు శాతం జీఎస్టీ మినహాయిస్తోంది. ప్రస్తుత ట్రెండ్ కు అనుగుణంగా రెడీమేడ్ దుస్తుల తయారీలో శిక్షణిస్తూ,



ఉత్పత్తులను ఆప్కో, ఈ కామర్స్ ద్వారా విక్రయాలు చేస్తోంది. కేవలం 15 నెలల కాలంలో నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా, గౌరవప్రదమైన జీవనం సాగించేలా కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు చేపట్టింది. రాష్ట్రంలో చేనేత రంగ అభివద్ధికి, నేతన్నల సంక్షేమానికి కార్యక్రమాలు చేపడుతూనే, ఆప్కో ద్వారా బకాయిలు కూడా చెల్లించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 84 చేనేత సొసైటీల నుంచి ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేస్తుంటుంది. నేతన్నల నుంచి కొనుగోలు చేసే వస్త్రాలను ఆప్కో షోరూమ్ లు, ఈ కామర్స్ ద్వారా విక్రయాలు చేస్తోంది. నేతన్నల నుంచి కొనుగోలు చేసిన వస్త్రాలకు సంబంధించి బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ మేరకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశాలు జారీచేశారు. తక్షణమే ఆప్కో ద్వారా నేతన్నలకు పడిన బకాయిలను చెల్లించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. మంత్రి ఆదేశాలకనుగుణంగా మొదటి విడతగా ఆప్కో అధికారులు రూ.2,00,32,615.41లను శుక్రవారం విడుదల చేశారు. ఈ నిధులు ఆయా చేనేత సొసైటీల ఖాతాల్లో జమకానున్నాయి. రాష్ట్రంలో ఏడు డివిజన్లలో 84 సొసైటీలు ఉన్నాయి. ఆ సొసైటీలకు మొదటి విడతగా రూ.2,00,32,615.41ల బకాయిలు చెల్లించారు. శ్రీకాకుళం డివిజన్లలో ఉన్న నాలుగు సొసైటీలకు రూ.7,57,142లు, విజయనగరం డివిజన్లలో ఉన్న ఏడు సొసైటీలకు రూ.3,44,007ల బకాయిలు విడుదల చేశారు. రాజమండ్రి డివిజన్లో 27 సొసైటీలకు రూ.61,07,690లు, విజయవాడ డివిజన్లో ఉన్న 21 సొసైటీలకు రూ.48,29,780లు చెల్లించారు. తిరుపతి డివిజన్లో ఉన్న 17 సొసైటీలకు రూ.36,64,628లు, కడప డివిజన్లో ఉన్న 5 డివిజన్లకు రూ.40,30,894లు బకాయిలు విడుదల చేశారు. కర్నూలు డివిజన్ లో ఉన్న ఏడు సొసైటీలకు రూ.2,98,472ల మొదటి విడత బకాయిలు చెల్లించారు.

# అమరావతి ఓఆర్ఆర్ అడుగులు

అమరావతి

అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి దాదాపు రూ.25 వేల కోట్ల వ్యయం అవుతుందని అంచనా. 190 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా ఈ రహదారి ఉండనుంది. దీనికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. ఈ ప్రతిపాదనలను కేంద్రానికి పంపగా, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాజధాని అమరావతి ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. ఓఆర్ఆర్‌కు దాదాపు రూ.25 వేల కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టు 190 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా ఉంటుంది. ఓఆర్ఆర్‌కు ఇరువైపులా రెండు వరుసల సర్వీస్ రోడ్లు కూడా ఉంటాయి. మొత్తం పది వరుసల నిర్మాణానికి ఈ అంచనాలు రూపొందించారు. ఈ ప్రతిపాదనలను అధికారులు కేంద్రానికి పంపారు. గతంలో ఈ ప్రాజెక్టుకు 70 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించారు. అప్పుడు దీని నిర్మాణానికి రూ.16,310 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించాల్సి ఉంది. ఇప్పుడు ప్రాజెక్టు వ్యయం రూ.25 వేల కోట్లకు చేరుతుందని అధికారులు చెబుతున్నారు. భవిష్యత్తులో భూసేకరణ భారం కాకుండా ఉండేందుకు ఆయన కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు.ఈ ప్రతిపాదనలను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ లోని ప్రాజెక్ట్ అప్రైజల్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీకి పంపారు. మోర్త్ ఆమోదం తెలిపితే ఆ ఫైల్(ప్రభుత్వ ప్రైవేటు




భాగస్వామ్య అప్రైజల్ కమిటీ) దగ్గరకు వెళుతుంది. ఆ తర్వాత సెంట్రల్ కేబినెట్ కమిటీ ఆఫ్ ఎకనమిక్ ఎఫైర్స్ ఈ ప్రాజెక్టు బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుంది. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తే అమరావతి ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు. వాస్తవానికి ఓఆర్ఆర్ నిర్మాణానికి మోర్త్ ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ మొదట 70 మీటర్ల వెడల్పుతో అనుమతి ఇచ్చింది. దీనికి సివిల్ పనుల కోసం రూ.12,995 కోట్లు అవుతుందని అంచనా వేశారు. అలాగే 1,702 హెక్టార్ల భూమిని సేకరించేందుకు రూ.2,665 కోట్లు, 124 హెక్టార్ల అటవీ భూమికి రూ.150 కోట్లు, పర్యావరణ అనుమతులకు రూ.200 కోట్లు, ఇతర ఖర్చుల కోసం రూ.300 కోట్లు కేటాయించారు. మొత్తంగా రూ.16,310 కోట్లకు ఆమోదం తెలిపారు. రింగ్ రోడ్డు లోపలి వైపు మాత్రమే సర్వీస్ రోడ్డు నిర్మించాలని కమిటీ పేర్కొంది.ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి భవిష్యత్తులో ఓఆర్ఆర్‌ను విస్తరించాల్సి వస్తే భూసేకరణ ఖర్చు పెరుగుతుందన్నారు. అందుకే ఇప్పుడే 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేయాలని కేంద్రాన్ని కోరారు. రింగ్ రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఉండాలని కేంద్రానికి లేఖ రాశారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి గడ్కరీతో చంద్రబాబు స్వయంగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు విజ్ఞప్తికి గడ్కరీ సానుకూలంగా స్పందించారు. 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు, ఓఆర్ఆర్‌కు ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణానికి ఆయన అంగీకరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 140 మీటర్ల వెడల్పుతో ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు అనుమతి లభించింది.రాష్ట్ర ప్రభుత్వం కూడా తనవంతుగా సహకారంగా నిర్మాణంలో ఉపయోగించే వస్తువులపై జీఎస్టీ 9 శాతం మినహాయించింది. మట్టి, కంకర, గ్రావెల్ వంటి వాటిపై సీనరేజ్ ఫీజును పూర్తిగా రద్దు చేశారు. ప్రభుత్వం దాదాపు రూ.2 వేల కోట్లు భరించనుంది. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.25 వేల కోట్లకు చేరగా.. అందులో భూసేకరణకు రూ.5,600 కోట్లు అవుతుంది.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు భరిస్తుంది.అమరాతి ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు భూసేకరణకు సంబంధించి ఏ భూములు కావాలో గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లా కలెక్టర్లకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు వివరాలు అందజేశారు. ఆ ప్రతిపాదనల్ని పరిశీలించి కలెక్టర్లు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. కొన్ని జిల్లాల నుంచి ఇప్పటికే వివరాలు అందజేయగా.. మరికొన్ని జిల్లాలవారు అందజేయాల్సి ఉంది.. మరో రెండు వారాల్లో వివరాలు వస్తాయంటున్నారు.

## వైకాపా అధికారంలోకి వస్తే.. అమరావతి నుంచే జగన్ పాలన

-మొదటిపేజీ తరువాయి

జరిగిన వే2న్యూస్ కాంక్లేవ్‌లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. సజ్జల మాటల్లోని ముఖ్యాంశాలు..

మూడు రాజధానుల ఆలోచన చేశారు.. విశాఖ వెళ్లాలనుకున్నారు

2019 వరకు కూడా జగన్‌కు మూడు రాజధానుల ఆలోచన లేదు. వచ్చి ఉంటే అప్పుడే చెప్పేవారు. రాజధాని నిర్మాణానికి ఎక్కువ ఎకరాలు అవసరమని, అది ప్రభుత్వ భూమి అయితే బాగుంటుందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలోనూ చెప్పారు. అందుకే ఆయన ఇక్కడ ఇల్లు కట్టుకున్నారు. మీరందరూ తాడేపల్లి ప్యాలెస్ అంటున్నారు. జగన్ సీఎం అయ్యాక.. అమరావతిలో పునాదులేస్తే ఎక్కడికి పోతుందో తెలియని పరిస్థితి ఉంది. రాజధాని అభివృద్ధికి రూ.లక్ష కోట్లు అవుతుందని చంద్రబాబే చెప్పారు. ప్రభుత్వం అంత భరించలేదనే.. జగన్ మూడు రాజధానుల ఆలోచన చేశారు. వాటిలో అమరావతి కూడా ఒకటి.

విశాఖపట్నం నుంచి పాలించాలని ఎన్నికల ముందు జగన్ అనుకున్నారు. అది కుదరలేదు. తాను మళ్లీ సీఎం అయితే అమరావతి నుంచే పాలిస్తానని ఇటీవల నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జగనే స్పష్టంగా చెప్పారు.

గుంటూరు- విజయవాడ మధ్య అభివృద్ధి చేస్తే చాలు. మచిలీపట్నాన్ని కూడా కలిపితే మెగా సిటీగా అభివృద్ధి అయ్యేది.

చంద్రబాబు రాజధానిపై ఖర్చు పెట్టకుండా కేంద్రం నుంచి గ్రాంట్స్ తెచ్చి ఎన్ని అద్భుత నగరాలు కట్టుకున్నా మాకు పర్లేదు.

ఇష్టారాజ్యంగా కేసులు పెడుతున్నారు. అందుకే అధికారులకు మళ్లీ మేమొస్తామని వార్నింగ్ కచ్చితంగా ఇవ్వాలి.

## అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

అందుబాటులో ఉందని తెలిపారు. వివిధ పోర్టుల నుండి మరియు తయారీ సంస్థల నుండి 29,236, మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు రవాణా దశలో ఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీ సంస్థల ద్వారా రాష్టానికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం గురువారం రాష్టానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు చొరవ ఫలితమే ఈ కేటాయింపు అని అన్నారు.

## సమాజానికి కళలు చాలా అవసరం

-మొదటిపేజీ తరువాయి

సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. తెలుగు సినీపరిశ్రమ ప్రపంచస్థాయికి చేరిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు సహకారం అందిస్తున్నట్లే, తెలుగు సినీపరిశ్రమకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు రాకపోవడానికి వారికి ప్రత్యేక రాజ్యాంగం ఉందేమోనని ఎద్దేవా చేశారు. వారు ఏ రాజ్యాంగం ఉన్నా.. భారత రాజ్యాంగాన్ని పాటించే తమ కూటమి ప్రభుత్వంలో అది చెల్లదని అన్నారు. కాగా, నేపాల్‌కు చెందిన ఎన్ఎసడీ విద్యార్థి ఒకరు పవన్‌కు తమ జాతీయ జెండా బ్యాడ్జిని ధరింపచేశారు.

## అసత్య ప్రచారాలు కొనసాగితే.. 11 సీట్లు కూడా మిగలవు

**హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత**

**బెంగుళూరులో ఫుల్ టైమ్ ఉంటూ.. ఏపీకి పార్ట్ టైమ్ వస్తున్న జగన్.. అక్కడి నుంచి బురద తెచ్చి ప్రభుత్వంపై చల్లుతున్నారు**

**వైద్య కళాశాలల పీపీపీ మోడల్ నిర్మాణంపై ప్రజల్ని భయపెట్టే యత్నం చేస్తున్నారు.**

**కళాశాలల నిర్మాణాలు లేకుండా ఆహా అనేలా 17 వైద్య కళాశాలలు కట్టేశామని చెప్పుకోవడం మాజీ సీఎం జగన్‌కే చెల్లింది**

**17 వైద్య కళాశాలలు నిర్మించానని చెప్తున్న జగన్ వాటి క్షేత్రస్థాయి పర్యటనకు రాగలరా..?**

అమరావతి



లండన్ మందులు వేసుకోకుండా మెడికల్ కళాశాలల గురించి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. బెంగుళూరులో ఫుల్ టైమ్ ఉంటూ.. ఏపీకి పార్ట్ టైమ్ వస్తున్న జగన్.. అక్కడి నుంచి బురద తెచ్చి ప్రభుత్వంపై చల్లుతున్నారని ఆరోపించారు. వైద్య కళాశాలల పీపీపీ మోడల్ నిర్మాణంపై ప్రజల్ని భయపెట్టే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు హోమ్ మంత్రి ఇవాళ (శుక్రవారం) మీడియాతో మాట్లాడారు. ఏపీలో కళాశాలల నిర్మాణాలు లేకుండా ఆహా అనేలా 17 వైద్య కళాశాలలు కట్టేశామని చెప్పుకోవడం మాజీ సీఎం జగన్‌కే చెల్లిందని హోమ్ మంత్రి అనిత మండిపడ్డారు. 17 వైద్య కళాశాలలు నిర్మించానని చెప్తున్న జగన్ వాటి క్షేత్రస్థాయి పర్యటనకు రాగలరా..? అని ప్రశ్నించారు. జగన్ కళాశాలలు కట్టానని చూపించేందుకు సిద్ధమైతే పోలీసు భద్రతతో తానే ఆయన్ను అక్కడికి తీసుకెళ్తానని వివరించారు. ఈ నేపథ్యంలో జగన్ ఆహా అనేలా నిర్మించిన వైద్య కళాశాలల్ని ప్రజలు చూడాలంటూ.. వైద్య కళాశాలల నిర్మాణ స్థితిగతులపై ఆమె వీడియో ప్రజెంటేషన్ ఇచ్చారు.

మొండి గోడల నుంచి ఇంటికో వైద్యుడిని తీసుకొస్తానని చెప్తున్న జగన్‌ను ఏమనాలని హోమ్ మంత్రి అనిత విమర్శించారు. తాను దేనినైనా మసిపూసి మారేడుకాయ చేయగలనని జగనే చెప్పుకుని అడ్డంగా దొరికిపోయారని పేర్కొన్నారు. పీపీపీ మోడల్‌ని జగన్ ప్రైవేటు పార్టనర్ షిప్ (జేపీపీ)గా భావిస్తున్నాడేమో అని అనుమానం వ్యక్తం చేశారు. పీపీపీ మోడల్ వల్ల ఏ ఒక్క సీటు కూడా పేదలకు తగ్గదని తేల్చి చెప్పారు. తొందరగా కళాశాలల నిర్మాణం జరిగి ప్రజలకు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో నిబంధనల ప్రకారం ఉన్న పీపీపీ విధానాన్ని ఎంచుకున్నామని ఆమె స్పష్టం చేశారు. జగన్ చేసిన పాపాలకు కొత్త అడ్మిషన్లు కూడా ఇంతవరకు రాలేదని ఆరోపించారు. వైద్య విద్యను సామాన్యులకు ఎంత మేర దూరం చేయాలో అంతమేర జగన్ దూరం చేశారని అనిత మండిపడ్డారు. సామాన్యులకు మెరుగైన వైద్య విద్య అందించాలనే కూటమి ప్రభుత్వ తపనను రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీలా నల్ల నోటుకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ తెలుగుదేశం కాదని ధీమా వ్యక్తం చేశారు. అసత్యాలు చెప్పినందుకే ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకు ప్రజలు సరిపెట్టారని గుర్తు చేశారు. ఇవే అసత్యాలు కొనసాగితే ఆ 11 కూడా మిగలవని హెచ్చరించారు. పగటి కలలు కంటూ.. మేకపోతు గాంభీర్యంతో మళ్లీ అధికారంలోకి వస్తానని జగన్ చెప్తున్నారని హోమ్ మంత్రి అనిత ధ్వజమెత్తారు.

# రాష్ట్రంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయవంతం

**ఎరువులు కొరత వైసిపి సృష్టి**

**ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు**

ఏర్పేడు-స్వర్ణసాగరం:-



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలు హామీల్లో భాగంగా ఏడాదిన్నరా కాలంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సఫలీకృతులయ్యారని తద్వారా ప్రజలకు మరింత చేరువైందుకు సూపర్ సిక్స్ పథకాలు దోహదపడ్డాయని పేరం నాగరాజు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అనంతపురంలో సంయుక్తం గా నిర్వహించిన సూపర్ సెక్స్- సూపర్ హిట్ అనే కార్యక్రమం విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఇదే పంతాలో కూడా సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేసి మరోసారి ఎన్డీఏ కూటమి అధికారంలో తీసు కురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూసి కృషి చేస్తున్నారని చెప్పారు. అయితే కొంతమంది వైసీపీ నేతలు ప్రజల్లో రైతుల్లో ఆందోళరేకితించే రీతిలో అసత్య ప్రచారాలు చేస్తూ ఉన్నారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయడం లేదంటూ తాజాగా వైస్ సిపి నాయకులు పోరుబాట పేరుతో రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లడం తగ దన్నారు. రైతాంగానికి అవసరమైన యూరియా, ఎరువు లు అందుబాటులోఉన్నాయనిచెప్పారు.రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని వైసిపి నేతల బురిడీ మాటల నమ్మే స్థితిలో ప్రజలు, రైతులు లేరన్నారు. ఇకనైనా అసత్య ప్రచా రాలు మానుకోవాలని వైసీపీ నేతలకు ఆయన హితవు పలికారు.

# సమాజానికి దశాదిశా నిర్దేశించేది ఉపాధ్యాయులే...

నెల్లూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12

సమాజాన్ని చైతన్య పరచి దశదిశ నిర్దేశించేది ఉపాధ్యాయులు అని బాలభవన్ డైరెక్టర్..జి.సుభద్రాదేవి అన్నారు. శుక్రవారం వెంకటేశ్వరపురంలోని శ్రీ విశ్వభారతి హైస్కూల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు సత్కరించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రభుత్వం ఉపాధ్యాయులను గౌరవిస్తారని ఈ స్కూల్ నుండి.. షేక్.అబ్దుల్ మజీద్, ఎన్.మంజుల గారిని మన ప్రభుత్వం సత్కరించడం అభినందనీయమన్నారు.విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సత్కరించడం కొత్త పంథాకు నిదర్శనం అన్నారు.భావిభారత పౌరులను,శాస్త్రవేత్తలను తీర్చిదిద్దేది మ న ఉపాధ్యాయులు అని ఆమె కొనియాడారు. నిస్వార్థం గా సేవ చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.సందర్భంగా షేక్ అబ్దుల్ మసీద్ అం డ్ మంజులను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నటుడు సింగంశెట్టి మురళీమోహన్‌రావు జయప్రకాష్ స్కూల్



కరస్పాండెంట్ షకీలాహెడ్‌మాస్టర్ పటాన్‌ఇమ్రాన్‌ఖాన్‌ఎస్‌వి సత్యంషేగూము ఉపాధ్యాయులు విద్యార్థు లు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి మొదటి వర్ధంతి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12

మండలంలోని నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి గోపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటపల్లి గూడూరు మండల సిఐటియు కార్యదర్శి మారు బోయిన రాజా మాట్లాడుతూ.... విద్యార్థి ఉద్యమాల నాయకత్వం జేఎన్‌యూ కాలంలోనే విద్యార్థుల హక్కుల కోసం, ప్రజాస్వామ్య విద్య విధానం కోసం పోరాడారని,కార్మిక-రైతు ఉద్యమాలు కార్మికుల వేతనాలు, రైతుల రుణ మాఫీ, MSP కోసం కఠినంగా పోరాడారని ప్రజాస్వామ్య పరిరక్షణ అత్యాచార పాలన, దమనకాండకు వ్యతిరేకంగా ఎల్లప్పుడూ నిలబడి, ప్రజాస్వామ్య హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని, సమాజ సమానత్వం, కుల, మత, భాష తేడాలు లేకుండా అందరి హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకులని, సమాజ చైతన్యం తన ప్రసంగాలు, రచనల ద్వారా శోషిత వర్గాలలో చైతన్యం నింపారనిరాజకీయ మార్గదర్శనం వామపక్ష ఉద్యమాన్ని బలోపేతం చేసి, అనేక సామాజిక ఉద్యమాలకు దారితీశారని, ప్రజా సమస్యలపై పోరాటం ధరల




పెరుగుదల, నిరుద్యోగం, రైతు సమస్యలు, విద్య,ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం ప్రజల తరఫున పోరాడి నిలిచారనిజాతీయ ఏకత్వం,దేశంలో విభజన కాదని, ఐక్యతే అభివృద్ధి కి దారి అని ప్రజలకు అవగాహన కల్పించిన మహోన్నత నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు పాకం పోలమ్మ, తులసమ్మ, పాపమ్మ, ఆటో వర్కర్స్ శీను, భాష, బాబు తదితరులు పాల్గొన్నారు

# కోట గ్రామ పంచాయతీ అభివృద్ధిపై నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పరుగులు





**కోట పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సహకారంతో కోట పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తా...నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి**

కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 12

కోట మండలం కోట గ్రామ పంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి పనుల వైపు తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పరుగులు తీస్తున్నారు. అభివృద్ధి పనులలో భాగంగా శ్యామసుందరపురం కాలనీలోని అరుంధతి వాడలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు తమ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి శుక్రవారం జెసిబి సహాయంతో 300 మీటర్ల నూతన త్రాగునీటి పైప్ లైన్ వేసేందుకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోట గ్రామపంచాయతీ పరిధిలో శ్యామసుందరపురం, ఎన్.సి.ఆర్ నగర్,దళితవాడలలో ప్రజల సౌకర్యార్థం సైడ్ డ్రైన్లు,త్రాగునీటి పైప్ లైన్లు వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సహకారంతో ముందుకు వెళ్ళటం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ,ఉప సర్పంచ్ గాది భాస్కర్,పంచాయతీ సిబ్బంది వెంకయ్య,స్థానిక నాయకులు గూడపాకల సుబ్బారావు,ఊటికంటి హనుమంత రెడ్డి,షేక్ ఇస్మాయిల్, స్థానికులు మంద వెంకటేశ్వర్లు,మా భాష,స్థానిక యువత పాల్గొన్నారు.

# ఫిర్యాదు పై విచారణ జరిపిన రెవిన్యూ సర్వే అధికారులు


కొడవలూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12

కొడవలూరు మండలం, యల్లాయ పాలెం పంచాయతీ లోని సర్వే 583,585 లోని వ్యవసాయ భూములకు దారి లేకుండా గేట్ పెట్టి, ఫెన్సింగ్ నిర్మించి వ్యవసాయ భూములలోకి పోకుండా అడ్డగించిన డేగ అనూష రెడ్డి, డేగ జనార్ధన రెడ్డి నిర్మించిన గేటు, ఇనుప కంచెను వ్యవసాయదారులతో కలిసి పరిశీలించిన మండల సర్వేయర్ వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, యానాధుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# 14న జనతా క్లినిక్ వారి సౌజన్యంతో గూడలి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 12

కోట మండలం గూడలి గ్రామంలోని కోట-నాయుడుపేట రోడ్డు మార్గం ప్రక్కనే ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సెప్టెంబర్14 తేదీన ఆదివారం కోట పట్టణంలోని జనతా క్లినిక్ సౌజన్యంతో ఉదయం 9.30 గం.నుండి 12.30 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు పల్లోలు రాజనాల, ఆములూరు నాగార్జునలు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా రాజనాల, నాగార్జున్ లు మాట్లాడుతూ జనతా క్లినిక్ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు.ఆదివారం ఉదయం 9.30 గం. నుండి 12.30 వరకు ఉచిత వైద్యశిబిరం జరుగుతుందని జనతా క్లినిక్ వైద్యులు డాక్టర్ ఉమేర,డాక్టర్ జగదీష్,నెల్లూరు అపోలో హాస్పిటల్ డాక్టర్ డాక్టర్ విక్రమ్ రెడ్డి లు ఈ వైద్య శిబిరంలో హాజరై స్త్రీ సంబంధిత వ్యాధులు,రక్తహీనత,కీళ్ళనొప్పులు, మోకాలి నొప్పి,నడుము నొప్పి,బిపి, షుగర్,రక్తహీనత,గ్యాస్ ట్రబుల్, కీళ్లు,ఎముకలు,నరముల సంబంధిత వ్యాధి,మొదలగు అన్ని వ్యాధులకు పరీక్షించబడుతుందని,షుగర్,బీపీ, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.పూర్తి వివరాలకు 9642414572,9642414592 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ అవకాశాన్ని చుట్టుపక్క గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# బదిలీపై వెళ్లిన సిహెచ్ఓ శ్రీనివాసమూర్తి కి ఘన సన్మానం



పూతలపట్టు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12

పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 7 సంవత్సరాలనుండి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గ పనిసేసి యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు బదిలీ పై వెళ్లిన శ్రీనివాసమూర్తి ని వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక డాక్టర్ ప్రవీణ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది సమావేశం కు జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ గారు హాజరై శ్రీనివాసమూర్తి అంకిత భావంతో ప్రజలకు మంచి సర్వీస్ ఇచ్చి సిబ్బందికి ఎటువంటి సమస్య లు రాకుండా యూనియన్ నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు అని తెలిపారు వైద్యాధికారులు శ్రీనివాసమూర్తి అందరికి అందుబాటులో ఉండి లైన్స్ క్లబ్ ద్వారా పీహెచ్సీ లో మీటింగ్ హాలు ఫార్మసీ రూమ్ వైటింగ్ బెంచీలు కట్టిచ్చి నాడదని అతని సేవలు మరువలేము అని తెలిపారుఈ పి హెచ్ సిలో పని సేసి 4 ఆరోగ్య కార్యకర్తలు బదిలీ పై వెళ్లిన వారిని సన్మానించారు ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఎన్జీవో ప్రెసిడెంట్ భానుప్రకాష్ మహేష్ ఎంపీహెచ్వో నరసింహప్రసాద్ హెచ్ ఎస్ లు నూర్జహన్ దర్మేంద్ర ఎమ్మెల్ హెచ్ పి ఎస్ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# "కళా ఉత్సవంలో" తోటపల్లి గూడూరు హై స్కూల్ విజేతలు అభినందించిన ఉపాధ్యాయులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12



జిల్లా స్థాయిలో జరిగిన " కళా ఉస్తావ్- 2025" లో భాగంగా పల్లిపాడు డైట్ కాలేజీలో జరిగిన డ్రాయింగ్ పోటీలలో తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు 2D పెయింటింగ్ లో K. జస్వంత్ 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి జిల్లా స్థాయిలో రెండవ స్థానాన్ని మరియు 9వ తరగతి చదువుతున్న %.భువనేశ్వర్ జిల్లాస్థాయి రెండవ స్థానంలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రియాజ్ అహ్మద్ విద్యార్థులను మరియు డ్రాయింగ్ మాస్టర్ గజేంద్ర అభినందించారు

# సచివాలయం సిబ్బంది బాధ్యతయుతంగా పనిచేయాలి





## కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12

సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించి విధులు బాధ్యాయుతంగా పని చేయాలని మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలకసంఘం పరిధిలోని గార్లపేట రోడ్డు, కాశిరెడ్డి బజారు, పామూరు రోడ్డు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయాలకు వచ్చిన ప్రజలకు వారి సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్యం గల నిరుద్యోగ యువతి, యువకులకు సర్వే వివరాలను తెలుసుకుని నూరుశాతం సర్వే పూర్తి చేయాలన్నారు. సిబ్బంది హాజరు పట్టి మరియు మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేసి రికా ర్డులు పరిశీలించారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కమీషనర్ తో పాటు మేనేజర్ ఐ.ప్రసాద్, నోడల్ ఆఫీసర్లు ప్రదీప్, పూర్ణిమ, కొండయ్య, వెంటేష్, నాయబ్ రసూల్ తదితరులు సచివాలయాలను తనిఖీ చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12

సీజన్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వాటిని దరిదాపులకు రాకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.శుక్రవారం కనిగిరి ప్రాంతంలోని శివ నగర్ కాలనీలో ఆరోగ్యం సిబ్బందితో కలిసి ఆయన పర్యటించి ఇంటి ఆవరణలో మొలిచిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు.అలాగే ఇంట్లోని మొక్కలను పెంచే తొట్లలో నిలువ ఉన్న నీటిని శుభ్రం చేసుకొని ఉంచాలన్నారు. ఇంటి పరిసరాలలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా ఉంటే వ్యాధులను దూరమౌతామన్నారు.మురుగునీరు నిలువ ఉన్నట్లయితే ఆచోట్ల దోమలు చేరి వ్యాధులు ప్రభలే అవకాశం ఎంతైనా ఉందన్నారు.పిచ్చి మొక్కలను తొలగించి,తులసి మొక్కలను పెంచినట్లయితే దోమలను నివారించవచ్చని సూచించారు. మనం నిత్యం తినే ఆహార పదార్థాలను బయట నుంచి తీసుకువచ్చిన కూరగాయలను శుభ్రంగా కడుక్కొని నిలువుంచుకోవాలన్నారు. ప్రస్తుతం వస్తున్న ఈ సీజన్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఇంటింటికి ఏఎన్ఎంతోపాటు ఆశ వర్కర్ల సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి చూచించ్చారు.విష జ్వరాల పట్ల వ్యాధి బారిన పడిన వారికి తగిన మందులు ఇంజక్షన్లు ఇస్తూ మిగతా వారికి ఆరోగ్య సూత్రాలు పై అవగాహన కల్పించాలని ఆయన ఆరోగ్య సిబ్బందికి ఆదేశించ్చారు.ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం చంద్రకళ ఆశా కార్యకర్త రమాదేవి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డి



ఐరాల, సెప్టెంబర్ 12 స్వర్ణ సాగరం

ఐరాల మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డి. ఐరాల శుక్రవారం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదం పొంది నా తరువాత ఐరాల ఎంపీడీవో ఆఫీస్ నందు బాధ్యతలు చేపట్టారు, అడ్మినిస్ట్రేషన్ అధికారిగా రామచంద్రపురం మండలంలో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం ప్రమోషన్ పొంది ఐరాల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు, కార్యాలయం అధికారులు,సిబ్బంది స్వాగతం పలికారు.

# ఫైనాన్స్ మాఫియాతో కుదేలవుతున్న పేదలు చిన్న చిన్న వ్యాపారస్తులు







స్వర్ణసాగరం ప్రతినిధి దక్కిలి

దక్కిలి మండల కేంద్రంలో, వడ్డి మాఫియాతో, మండల కేంద్రంలో వడ్డి వ్యాపారస్తులు తండల్, వారపు వడ్డీ రోజువారి వడ్డీ మాఫియాతో చిన్నచిన్న వ్యాపారస్తులు, దినసరి కూలీలు, పేదలు అధిక వడ్డీతో జీవితాలు బజార్ ఫాలో అవుతున్నాయి, పేదలు తమ ఆర్థిక అవసరాల కోసం వ్యాపారాల కోసం నెలకు నూటికి పది నుండి 20 రూపాయలు వడ్డీ వ్యాపారస్తు దగ్గర అప్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వంద రోజులలో తీర్చే తండల్ బిజినెస్, మరికొందరు వారపు వడ్డీలు, రోజువారి వడ్డీలతో మూడు పూలు ఆరు కాయలు గా సాగుతుంది. మార్లగుంట, దక్కిలి,వెంబలూరు, ఈ గ్రామాలకు సంబంధించిన పదిమంది వరకు తండలు, వారపు వడ్డీ రోజువారి వడ్డీలు వ్యాపారాలు చేస్తున్నారు, కొందరైతే పేకాట క్రికెట్ బెట్టింగ్ తాగుడు కూడా రోజువారి వడ్డీకి డబ్బులను సమకూరుస్తున్నారు. వారి వలలో చిక్కుకున్నవారు రోజువారి వడ్డీలు కట్టలేక ఇంటి నందు వస్తువులు ఆడువారి తాళిబొట్టు సైతం కుదవ పెట్టి పరువు కాపాడుకుంటున్నారు అప్పులు చేర్చలేని పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారస్తులు షాపులు దగ్గరికి వెళ్లి గొడవ చేయటం, మరికొందరైతే ఏకంగా వాళ్ళ ఇంటి దగ్గరికి వెళ్లి బెదిరింపులకు దిగుతున్నారు, మా డబ్బు కట్టకుంటే మీరు ఈ భూమ్మీదే ఉండరని బెదిరిస్తూ మానసికంగా వేధిస్తున్నారు, తమ గోడు ఎవరికైనా చెప్పుకోవాలన్నా తమను బాకీలు కట్టమని చెప్పే వారే కానీ అధిక వడ్డీలు ఎందుకు కట్టాలని, అధిక వడ్డీలకు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించేవారు లేకపోవటం కనబడుతుంది. మరి కొంతమంది వడ్డీ వ్యాపారస్తులు డబ్బు ఇచ్చేటప్పుడు తండల అని చెప్పి తండల్ ముగిసిన తర్వాత ప్రామేసర్ నోటు అడిగితే మేము ఇచ్చింది తండలకు కాదు రోజువారి వడ్డీకి అని చెప్పి ప్రామిసర్ నోట్ ఇవ్వటం లేదు మీరు పూర్తి అమౌంట్ ఇస్తే గాని ప్రామిస్ నోటు ఇవ్వమని బెదిరిస్తున్నారు, మొరపెట్టుకున్న మా దగ్గర ప్రామిసరీ నోట్స్ ఉన్నాయని బెదిరిస్తున్నారు, అలాగే షాపు దగ్గరకి ఒక అయిదారు మందికి మద్యం ఇప్పించి షాపుల దగ్గర పంపించి అసభ్యకరమైన పదజాలతో మమ్మల్ని వేధిస్తున్నారు. ఈ వ్యాపారులు మండల కేంద్రంలోని కాకుండా గ్రామాలు కూడా బాగా విస్తరించింది, కొందరైతే ఈ బాకీలు కట్టలేక గ్రామాలను విడిచిన పరిస్థితి కూడా ఉంది ఇప్పటికైనా యు వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలకు ఎటువంటి ప్రాణహాని జరగకముందే దక్కిలి పోలీసులు వడ్డి మాఫియా పై ప్రత్యేక దృష్టి ఉంచి వారి ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

# నమస్తే పథకం ద్వారా వేస్ట్ పెక్కర్ల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి





- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కో
- ఆర్డినేటర్ టి.అనిల్ కుమార్
- కనిగిరి వేస్ట్ పిక్కర్ల నమోదు
-కార్యక్రమం ప్రారంభం.

కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12

నమస్తే పథకం ద్వారా వేస్ట్ పెక్కర్ల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయడం జరుగుతుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కో ఆర్డినేటర్ టి.అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయం నందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ భాగస్వామ్యంతో చెత్త కాగితాలు ప్లాస్టిక్ డబ్బాలు సేకరించి జీవనం సాగించే కార్మికుల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) పథకం లో భాగంగా వేస్ట్ పిక్కర్ల నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ పథకం ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుకునేవారు, జుట్టు సేకరించేవారికి అనధికార పారిశుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయోజనాలు, కల్పించుటకు తోడ్పడుతుందని, వృత్తికి ఉపయోగపడే పి.పి.ఈ కిట్ లు ఈ పథకం ద్వారా నమోదు చేసుకున్న వారికి అందజేయడం జరుగుతుందన్నారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి పురపాలక సంఘం పరిధిలో కాశిరెడ్డి కాలనీ, మంగళమాన్యం, బొగ్గులు గొంది కాలనీ, పాతురు తదితర ప్రాంతాలలో వందలాదిగా చెత్త కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, జుట్టు సేకరించే వారు ఉన్నట్లుగా గుర్తించామని వివరాలు నమోదు చేసి వారిని సామాజిక భద్రత పథకాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, పట్టణంలోని ప్రతి ఒక్క వేస్ట్ పికర్, హెయిర్ పి కర్స్ నమస్తే కార్డులో ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు. మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆధార్ లో లేని వేస్ట్ పిక్కర్లను గుర్తించి వారికి ఆధార్ కార్డులు తీయించడం జరుగుతుందని, జీరో బ్యాంక్ అకౌంట్ లో ఈ శ్రమ కార్డులు ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడడం ఈ పథకం యొక్క లక్ష్యం అని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో చదివే వేస్ట్ పిక్కర్ ల పిల్లలకు ఈ పథకం ద్వారా ఆ పాఠశాలలో ఫీజులను చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిబిఆర్సీ రిసోర్స్ ఆర్గనైజేషన్ గా ఎంపిక అయి జిల్లాలో 7 పురపాలక సంఘం పరిధిలో ఈ కృషిలో నిమగ్నమైందని డిబి ఆర్సి రీజినల్ కో– కోఆర్డినేటర్ గార్ల కోటేశ్వరరావు తెలియజేశారు. 60 మందికి పైగా వేస్ట్ పిక్కర్లు,హెయిర్ పిక్కర్లు హాజరయ్యారని వారిలో అన్ని ఆధారాలు కలిగి ఉన్న వారిని నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు, ఇండియా పోస్టల్ సిబ్బంది జి.ప్రజ్వల,స్వచ్ఛ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి పై రాష్ట్రవ్యాప్తంగా నిరసన

## తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన టీచర్స్ ఫెడరేషన్



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 12

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన వారాన్ని జరుపుతూ ఉన్న కారణం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకటిన్నర సంవత్సరాలు జరుగుతున్నప్పటికీ ఇంతవరకు డిఏల గురించి కనీస ప్రస్తావన లేదు. పిఆర్సి ప్రకటన చేసిన ప్రసక్తి లేదు. పిఆర్సి కమిషన్ నియమించి ఐఆర్ ప్రకటించాల్సిన పరిస్థితుల్లో ఇంతవరకు కూడా దాని గురించినటువంటి ఒక ఊసు కూడా లేని పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా తక్షణమే పెండింగ్లో ఉన్న నాలుగు డిఎలకుగాను రెండు డీఎ లను కచ్చితంగా ప్రకటన చేయాలి. లేని పక్షంలో ఉద్యమానికి వెళ్లాల్సిన పరిస్థితి ఈ ఉద్యమాల్లో జరిగేటటువంటి అన్ని పరిస్థితులకి ప్రభుత్వ బాధ్యత వహించాల్సిన పరిస్థితి కాబట్టి దసరాకి తక్షణంగా రెండు డిఎ లను ప్రకటించాలి పిఆర్సి కమిషన్ 2023 లో నియమించాలి కానీ రెండు సంవత్సరాలు పూర్తయి మూడో సంవత్సరం వస్తున్నప్పటికీ కూడా ఇంతవరకు ప్రభుత్వ పాలకుల ఆలోచన విధానాలు మారడం లేదు కావున తక్షణమే కమిషన్ వేసి ఐఆర్ 30% గా ప్రకటించాలని కోరుతున్నాము. తదుపరి ఏవైతే పెండింగ్ బకాయిలు ఉన్నాయో తక్షణమే చెలించాలి. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన వారాన్ని జరుపుతూ ఉన్న కారణం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకటిన్నర సంవత్సరాలు జరుగుతున్నప్పటికీ ఇంతవరకు డిఏల గురించి కనీస ప్రస్తావన లేదు. వెంటనే పిఆర్సి కమిషన్ ని నియమించి ఐఆర్30% ప్రకటించాలి.2003 డియసీ ఉపాధ్యాయులకు మెమో 57 ను అమలుపరచి వారిని పాత పెన్షన్ పరిధిలోకి తీసుకురావాలి. తక్షణంగ పై సమస్య లను పరిష్కారించాలని కోరుతూ మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. పై కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సి. హెచ్ హాజరత్ , తోటపల్లి గూడూరు మండల ప్రధాన కార్యదర్శి యస్. వెంకటేశ్వర్లు, ఉపాధక్షులు షేక్ అహ్మద్ బాషా, కార్యకర్తలు ఎ. లలిత రాజ్య లక్ష్మీ, ఎ. శ్రీనివాసులు, షేక్. లెనిన్ బాబు, జి. శ్రీనివాసులు, సయ్యద్ ఖాజా మస్తాన్, పి. బాలచంద్రుడు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/15905
జాతీయ తెలుగు దినపత్రిక



# తన సామాజిక వర్గానికి మేలు చేకూర్చేందుకే తెరపైకి పిపిపి విధానం

## - బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ ఆరోపణ

చిత్తూరు,స్వర్ణసాగరం,సెప్టెంబర్ 12

తమ సామాజిక వర్గం అభివృద్ధి, లంచాల కోసమే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్షిప్ ( పిపిపి ) విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెరపైకి తీసుకొచ్చారని బహుజన్ సమాజ్ పార్టీ ( బీఎస్పీ ) రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక బిఎస్పీ కార్యాలయంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పి సురేంద్రబాబు అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను తమ పార్టీ తీవ్రంగా ఆక్షేపిస్తోందన్నారు. కూటమి సర్కార్ ఎత్తుగడను గమనిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధంగా కుట్రలు సాగుతున్నాయని అనిపిస్తోందన్నారు. రాష్ట్ర సర్కార్ తీరుతో ఆయా సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యకు దూరం కావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు ఆయా సామాజిక వర్గాల విద్యార్థులు రాజ్యాంగబద్ధంగా పొందాల్సిన రిజర్వేషన్లను సైతం కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. అన్ని ప్రభుత్వ రంగాలను బడా ప్రైవేటు వ్యక్తులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న కూటమి సర్కార్... నేడు మెడికల్ కళాశాలలు, మెడికల్ సీట్లను సైతం అమ్ముకొనే పనిలో పడిందని ధ్వజమెత్తారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పి సురేంద్రబాబు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తే తనకు ప్రధానమని గద్దెనెక్కిన చంద్రబాబునాయుడు, నేడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షపండుగా మిగిల్చే పనిలో పడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలోని ముఖ్య నాయకులు, తమకు అనుకూలంగా ఉండే బినామీలకు కోట్ల రూపాయలలో మెడికల్ కాలేజీలు, మెడికల్ సీట్లను విక్రయించేలా పన్నాగం పన్నుతున్నారని మండిపడ్డారు.



అందులో భాగంగానే రాష్ట్రంలో తాజాగా 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి లీజుకు ఇవ్వాలని చూస్తుండడం దారుణమన్నారు. రాజ్యాంగంలోని ఏ నిబంధన మేరకు... ఎలాంటి అధికారాలతో ప్రజల ఆస్తులను 63 సంవత్సరాల పాటు లీజుకు ఇస్తారో కూటమి సర్కార్ తెలపాలని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తారని ... అందులో భాగంగా నేడు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వంతు వచ్చిందని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి నారాయణకు చెందిన నారాయణ విద్యా సంస్థలకు మెడికల్ కళా శాలలను అప్పనంగా దారాదత్తం చేసేందుకు చంద్రబాబు సర్కార్ అనధికారికంగా నిర్ణయాలు తీసుకుందని ఆరోపించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, ఈ ప్రయత్నాన్ని అన్ని ప్రతిపక్ష పార్టీలు, రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడం పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి విద్యార్థులను దగా చేయడమే అవుతుందని మండిపడ్డారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన సొంత జిల్లాలో కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటు, ఉన్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై తన స్పష్టమైన వైఖరిని తెలియజేయాలన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమ రూపంలో తమ బిఎస్పి సమాధానం చెబుతుందని ఆయన హెచ్చరించారు కాగా ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా నాయకులు, ఆయా నియోజకవర్గాల ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# విమానోత్సవము వాహనం పై భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడు.





కాణిపాకం , సెప్టెంబర్ 12 స్వర్ణ సాగరం

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక బ్రహ్మోత్సవాలు విమానోత్సవము వాహనంపై కాణిపాకం గ్రామ పురవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చిన గణనాథుడు. ఉదయం స్వామి వారి అభిషేకం ఉదయదారులు కీర్తిశేషులు కే. రామకృష్ణ పిళ్ళై, వారి కుమారుడు కె.ఆర్ గణపతి మరియు కుటుంబ సభ్యులు ఐరాల , మరియు దేవస్థానం వారు, ఉభయదారులగా వ్యవహరించారు. అలాగే రాత్రి ఉభయదారులు గా ఉదయం వ్యవహరించినవారు వారుస్వామి



ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి విమానోత్సవము వాహనం పై స్వామి అమ్మవార్లను ఉంచి మంగళ వాయిద్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శన నడుమ ఘనంగా గ్రామ మాడ వీధుల గుండా ఘనంగా ఊరేగింపును నిర్వహించారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పెంచల కిషోర్, డిప్యూటీ ఈవో సాగర్ బాబు, ఏ ఈ ఓ రవీంద్రబాబు, ఎస్ వి కృష్ణారెడ్డి , హరి మాధవరెడ్డి, సూపర్డెంట్ కోదండ పాణి , వాసు,టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ఆలయ అర్చకులు, బాలు స్వామి, బాబు స్వామి ,వీరితోపాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# "ఉయ్యాల ఫంక్షన్లో" మాజీ మంత్రి ప్రసన్న





బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణసాగరం సెప్టెంబర్ 12

మండలంలోని మునులపూడి గ్రామ వైసిపి ఉపసర్పంచ్ పట్టి వెంకటరమణారెడ్డి మనవరాలు ఉయ్యాల ఫంక్షన్ సందర్భంగా మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి మరియువైసీపీ సీనియర్ నాయకులుపాల్గొన్నారు

# నేడు నాయుడుపేటలో విద్యుత్ కి అంతర్యం.

## సబ్ స్టేషన్ నందు మరమ్మతులు

## కె.వి .వరప్రసాద్ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) సెప్టెంబర్ 12.




తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం విద్యుత్ సబ్స్టేషన్ నందుకె.వి .వరప్రసాద్ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయుడుపేట సబ్ డివిజన్ నాయుడుపేట విద్యుత్ వినియోగదారులకు ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ఈరోజు అనగా 13- 09 -25 తేదీ శనివారం నాడు జువ్వలపాలెం 33/11కేవీ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కొరకు ఉదయం 9 గంటల నుంచి 1 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుంది.. నాయుడుపేట టౌన్ రూరల్ లోని జువ్వలపాలెం సబ్ స్టేషన్ నుండి వెళ్లే 11కెవి ఫీడర్స్ అన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలదు జువ్వలపాలెం,మందబయలు , కారుమంచువారి కండ్రిగ,శ్రీనివాసపురం,జగనన్న లే అవుట్ విద్యుత్ సరఫరా నిలిపివేయబడును మరియు పెళ్లకూరు మండలంలో పల్లకూరు చెంబెడు శిరసనం బేడు సబ్స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ లైన్ మరమ్మత్తుల కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించగలరని కోరుకుంటున్నాము

విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 సెంటర్ ను ఏర్పాటు చేశారు.

# దేవస్థానం కి కెనరా బ్యాంక్ సౌజన్యంతో ఎలక్ట్రిక్ వాహనం విరాళం

## ఆలయ అధికారులకు అందజేస్తున్న దాతలు



కాణిపాకం, సెప్టెంబర్ 12 స్వర్ణ సాగరం

కాణిపాకం ఎలక్ట్రిక్ వాహనం దేవస్థానం కు విరాళం. కాణిపాకం శుక్రవారం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానముకు కెనరా బ్యాంక్ సౌజన్యంతో ఎలక్ట్రికల్ బ్యాటరీ వాహనం విరాళం సుమారు విలువ 5,50,000 రూపాయలు, కెనరా బ్యాంక్ వారు ఆలయానికి విచ్చేయు వికలాంగులకు వృద్ధులకు ఈ వివాహనాన్ని వినియోగించుటకు డీఈఓ సాగర్ బాబు కి అందజేశారు, ఈ కార్యక్రమంలో ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, చీఫ్ జనరల్ మేనేజర్ అనురాధ, పాండురంగ జనరల్ మేనేజర్, రామ్మోహన్ డిప్యూటీ జనరల్ మేనేజర్, పట్నం కెనరా బ్యాంక్ మేనేజర్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

## టిడిపి సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు



ఐరాల, సెప్టెంబర్ 12 స్వర్ణ సాగరం

ఐరాల, నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు. తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు నారా లోకేష్ నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారు, అనంతపురం పర్యట నను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారు.రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్నుకమాండ్ కంట్రోల్ రూమ్ మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు.బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు.ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపో యినప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారు.మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్చాటి చెప్పారు.కేంద్రం అండతో సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగారక్షించడానికి లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారు.నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలనుసురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునా యుడు కి, మంత్రివర్యులు లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేసిన పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు.

# లోకేష్ బాబు చిత్తశుద్ధిని కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు,స్వర్ణ సాగరం,సెప్టెంబర్ 12

ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తాన్ని అందించడంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు సాటెవ్వరూ లేరని కొనియాడారు.చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.నేపాల్లో నెలకొన్న విధ్వంసకాండ అల్లర్ల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న తెలుగువారిని ఆంధ్రప్రదేశ్ కు సురక్షితంగా రప్పించడం కోసం లోకేష్ బాబు తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు.. తండ్రికి తగ్గ తనయుడిగా ఆయన బాధ్యతతో వ్యవహ రించడం వల్లే ప్రవాసాం ధ్రులు క్షేమంగా భారతావనికి చేరుకోగలిగారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు.నేపాల్లో నెల కొన్న ఉద్రిక్తతలు.., అలజడుల నేపథ్యంలో అక్కడున్న తెలుగువారిని ఏపీకి తీసుకొ చ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన ఆపరేషన్ సక్సెస్ అవడం పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం హర్షం వ్యక్తం చేశారు.తెలుగు వారి పట్ల లోకేష్ బాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఇదో నిదర్శనం అన్నారు. జవాబుదారీగా ఎలా ఉండాలో ఆయన నిరూపించారని తెలిపారు.కష్టాల్లో ఉన్న ప్రజలకు.. అండగా ఎలా నిలబడాలో చేతల్లో చేసి చూపారని మంత్రి నారా లోకేష్ బాబు చిత్తశుద్ధిని ప్రశంసించారు. తెలుగు ప్రజల సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఎప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని చిత్తూరు ఎంపీ తెలియజేశారు.

# డోర్నకల్లో మంచినీటి కటకట

## అధికారులు తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలి

## బిఆర్ఎస్ పట్టణ నాయకులు సాధనాల రాము



స్వర్ణ సాగరం డోర్నకల్ సెప్టెంబర్ 12

డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో గత మూడు రోజులుగా మంచినీటి సరఫరా లేక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్టించుకోకపోవడం శోచనీయమని పట్టణ బిఆర్ఎస్ నాయకులు సాధనాల రాము,అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలలో కరెంట్ కష్టాలు నీటి కష్టాలతో పాత రోజులు గుర్తుకొస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన మంచినీటి సమస్యను పరిష్కరించి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చాలన్నరు. లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు

# రేణిగుంట-వెంకటాపురం రహదారిపై పిచ్చి మొక్కల తొలగింపు




రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబరు 12

రేణిగుంట-వెంకటాపురం రహదారిపై దట్టంగా పెరిగిన పిచ్చిచెట్లు, ముళ్లకంపలు రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి. రోడ్డుపైకి వ్యాపించిన చెట్ల కొమ్మలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, పరిస్థితిని గమనించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాపీ రెడ్డి, నాదముని రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, రోడ్డుకు ఇరువైపులా వ్యాపించిన పిచ్చి మొక్కలు, చెట్ల కొమ్మలను తొలగించాలని ఆదేశించారు. దీంతో జెసిబి సహాయంతో రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అన్నాస్వామిపల్లి గ్రామం వరకు శుభ్రత కార్యక్రమం చేపట్టారు. రహదారి విశాలంగా మారడంతో వాహనదారులు,పాదచారులుఊరటవ్యక్తం చేస్తూనాయకులకృషిని అభినందించారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐ లలో అడ్మిషన్ ల కోసం దరఖాస్తులు ఆహ్వానం



స్వర్ణసాగరం డోర్నకల్ సెప్టెంబర్.12

జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు, ఐటిఐ లలో వివిధ రకాల గ్రేడులలో ఖాళీగా ఉన్నటువంటి సీట్లను నాలుగవ దశలో వాక్ ఇన్ అడ్మిషన్ల ద్వారా తేదీ 15. 9. 2025 నుండి 30.9. 2025 మధ్యాహ్నం 1 గంట వరకు నింపబడతాయని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎన్ బాబు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను అభ్యర్థులు ఎస్.ఎస్.సి పాసై ఉండాలని తేది.01.08. 2025 తేదీ నాటికి 14 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని, ఆసక్తి ఉన్న కొత్తగా చేరే అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. వారు వాక్ ఇన్ అడ్మిషన్ కు నేరుగా హాజరు కావచ్చని అన్నారు. 1,2 మరియు 3 దశలలో ఏటీసీ/ ఐటిఐ, ప్రైవేటు ఐటిఐ లలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని అట్టి ఐటిఐ లలోనూ ప్రవేశాన్ని పొందని అభ్యర్థులు నేరుగా ప్రభుత్వ ఐటిఐ/ ఎటిసి మరియు ప్రైవేట్ ఐటిఐ లలో ప్రవేశానికి వెళ్లవచ్చునన్నారు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా వాక్ ఇన్ అడ్మిషన్కు అర్హులు అన్నారు. వెరిఫికేషన్ చేసుకున్నా మరియు చేసుకొని వారు కూడా అర్హులన్నారు. అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి అన్నారు. అడ్మిషన్ కోసం https://iti.telangana.gov.in వెబ్సైట్ అడ్రస్ ని సంప్రదించాలన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడిన దరఖాస్తులను వాక్ ఇన్ అడ్మిషన్ కోసం పరిశీలనలోకి తీసుకుంటారని తర్వాత వచ్చినవి తదుపరి రోజుకు స్వీకరించబడతాయని అన్నారు. 1,2 దశలలో అడ్మిషన్లలో సీట్లు పొందిన అభ్యర్థులు ఇతర ఐటిఐ లలో వెళ్లడానికి ఎంపికలను సమర్పించాలని స్లైడింగ్ ద్వారా అడ్మిషన్ పొందిన అభ్యర్థులు సవరించిన కేటాయింపులకు వెళ్లాలన్నారు. ప్రత్యేక ఐటిఐ లలో అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు సంబంధిత ఐటిఐ లకు నేరుగా హాజరు కావాలన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే ఈ అవకాశం కలదని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ/ ఏటిసి మరియు ప్రైవేటు ఐటిఐ లలో సీట్ల లభ్యతను బట్టి ప్రతిరోజు ఉదయం అప్డేట్ చేస్తామన్నారు. అభ్యర్థి తమకు ఆసక్తి ఉన్న ట్రేడ్లలో ఆరోజు ఖాళీలు అందుబాటులో ఉన్న చోటుకు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ మొత్తం తేదీ 15. 9. 2025 నుండి 30.9. 2025 మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు తేదీ 12. 9. 2025 నుండి స్వీకరించబడతాయని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# విస్తృతంగా సేవా కార్యక్రమాలు




పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్12.

భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్ర రెడ్డి వెల్లడించారు. శుక్రవారం తాల్వాయిపాడు భారతీయ జనతా పార్టీ కార్యాలయము నందు జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆదేశాలు మేరకు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఈనెల 17 నుండి అక్టోబరు 2 వరకు జరగవలసిన సేవా పక్షోత్సవాలపై వివరించారు. జరగబోయే సేవ పక్షోత్సవాల కార్యక్రమంపై మండలంలో జరగవలసిన సేవా కార్యక్రమాలు స్వచ్ఛత అభియాన్ మరియు దినదాయల్ పండిట్, గాంధీ జయంతి గురించి పెళ్లకూరు మండలం బిజెపి నాయకులకు పదాధికారులకు మరియు కార్యకర్తలకు సేవ పక్షోత్సవాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం బిజెపి అధ్యక్షులు కలిచేటి నరసింహులు, మురళి, వీరయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టీల్ గ్లాసులు పంపిణీ



పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 12.

మండలంలోని భీమవరం గ్రామంలో ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు రాగిజావ తాగేందుకు స్టీల్ గ్లాసులను మనోజ్ హార్వెస్టర్ యజమాని శ్రీనివాసులు శుక్రవారం పంపిణీ చేశారు.సుమారు 5వేలు రూపాయల విలువ చేసే 150 స్టీల్ గ్లాసులను అందించామని తెలిపారు. ఈసందర్భంగా ధాతలను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘు, ఉపాధ్యాయులు రవిచంద్ర, సుబ్రమణ్యంరెడ్డి, రమేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడైనా నది ప్రవాహక ప్రాంతాల నందు ఇసుక తవ్వుట నిషేధం

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు,స్వర్ణసాగరం,సెప్టెంబరు12

జిల్లాలో ఎక్కడైనా నది ప్రవాహక ప్రాంతాల నందు ఇసుక తవ్వుటకు నిషేధమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలను ఆదాయం కోసం కాకుండా సులభంగా ఇసుక అందుబాటులో ఉంచడం ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. జిల్లాలో మూడు డిపోలలో మరియు పట్టా శాండ్ నందు సుమారు 45,850 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందని తెలిపారు. ఇసుక పంపిణీ నియంత్రించేందుకు రవాణా, గనులు మరియు రెవెన్యూ శాఖా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశించారుగతంలో ఇసుక కాంట్రాక్టర్లు జరిపిన ఇసుక అక్రమ త్రవ్వకాల గురించి ఏపీ ఎస్ ఎ సి సంస్థ వారు పంపించిన వివరములను జిల్లా స్థాయి ఇసుక కమిటీ వారు సమీక్షించి తదుపరి చర్యలు తీసుకొనుటకు చర్యలు చేపట్టడం జరిగిందని చిత్తూరు జిల్లా వారు జిల్లాలో ఎక్కడైనా నదీ ప్రవాహక ప్రాంతాల నందు ఇసుక త్రవ్వుటకనిబంధనలకువిరుద్ధంగా యంత్రాలను ఉపయోగించిన యెడల మరియు అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలించిన యెడల తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకొనవలసినదిగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎస్పి మణికంఠ చందోలు మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యత పరిమాణం ధర మరియు సమయం కీలక అంశాలుగా పర్యవేక్షణలో ఉన్నాయని తెలిపారు. అక్రమ కార్యకలాపాలను నివారించడానికి మైన్స్ మరియు పోలీస్ అధికారులకు కఠినంగా పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించబడ్డాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, మైన్స్ డిడి సత్యనారాయణ, ఎస్ ఈ ఆర్ డబ్ల్యూఎస్ విజయ్ కుమార్, ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఈ ఈ ఇరిగేషన్, డి డి గ్రౌండ్ వాటర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పంపిణీ ప్రక్రియ, కేజీబివి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.

స్వర్ణ సాగరం డోర్నకల్ సెప్టెంబర్ 12

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లాలోని గార్ల , డోర్నకల్ మండలాలో కొనసాగుతున్న యూరియా సరఫరా ప్రక్రియ, కేజీబివి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లను శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో కొనసాగుతున్న యూరియా పంపిణీ సరఫరా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అధికారి అంకితభావంతో పనిచేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక ప్రకారం యూరియా సరఫరా చేస్తూ వచ్చే యూరియా కు సంబంధించి ముందస్తు సమాచారం ఇస్తూ పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నారని, ఈ రోజు గార్ల ప్రాథమిక సహకార సొసైటీ (222), ములకనూరు, (222), డోర్నకల్ మండలం గొల్లచర్ల ప్రాథమిక సహకార సొసైటీ లో (333) బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.కేంద్రాల వద్ద రైతులకు త్రాగునీరు, టెంట్లు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. గార్ల కేజీబీవీనీ సందర్శించి తరగతి గదులను, పరిసరాలను, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, లను పరిశీలించారు, పిల్లలకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనను అందించి ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులుగా తీర్చిదిద్దాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.గార్ల, డోర్నకల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో సబ్ సెంటర్ పరిధిలో సిద్ధంగా ఉండాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, సిబ్బంది హాజరు వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.పాఠశాలలు, హాస్పిటల్స్ పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రైతులకు యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నుండి వచ్చే యూరియాను పోలీస్, వ్యవసాయ సహకార అన్ని విభాగాల సిబ్బందితో కలిసి పారదర్శకంగా వేగంగా సరఫరా చేయడం జరుగుతుందని రైతులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఆయన సూచించారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారులు డిపిఓ హరిప్రసాద్, నరసింహ మూర్తి, స్థానిక తహసీల్దారులు శారద, ఇమ్మానియేల్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు రామారావు, మురళీ మోహన్, తదితరులు ఉన్నారు.





# దక్కిలి ఉపాధి పనులలో అవినీతి

## - విధులనుండి మేట్ రాజశేఖర్ ను

## - తొలగించిన ఏపీడీ అధికారి

స్వర్ణ సాగరం ప్రతినిధి దక్కిలి



తిరుపతి జిల్లా దక్కిలి మండలం సదరు పంచాయతీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో బోగస్ మాస్టర్లు వేసి అవినీతికి పాల్పడుతున్న అనేక అంశాలపై దక్కిలి మండల వైఎస్ఆర్సిపి యువ నాయకుడు మాదిరెడ్డి మునిరామ్ రెడ్డి మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి హామీ పనులుపై ఒక ఏడాదిలో రెండుసార్లు అవినీతి అక్రమాలు బయట పెట్టడం జరిగిందని పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులను బడుగు బలహీన వర్గాలకు ఉపాధి పనులకు వేతనం కల్పించకుండా వ్యాపారవేత్తలకు నిధులు కట్టబెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక యాడాదిలో సుమారు రెండు లక్షల పైగా అవినీతి జరిగిందని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా గతంలో గూడూర్ డివిజన్ గ్రామీణ ఉపాధి అధికారి విచారణకు వచ్చి దక్కిలి పంచాయతీ లో జరిగిన అవినీతిని బయటపెట్టి,విధులనుండి ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించడం జరిగిందని,మరల ఈ సమస్య కొనసాగడం జరుగుతుందని ఈ అరాచకాలను పూర్తిగా అరికట్టడమే మా ప్రయత్నం అని,గవర్నమెంట్ పై మరో ఉద్దేశం లేదని ఆయన తెలియజేశారు.12-09-2025 శుక్రవారం దక్కిలి పంచాయతీలో ఉపాధి హామీ పనులలో జరిగిన అవినీతి విచారణలో భాగంగా గూడూర్ డివిజనల్ ఉపాధి హామీ అధికారి దక్కిలి వచ్చి విచారణ చేపట్టి,పూర్తి వివరాలు తెలుసుకుని నరసనాయుడు పల్లి గ్రామానికి చెందిన ఎన్,రాజశేఖర్( మేట్) ఈ అవినీతికి పాల్పడ్డాడని,అతడిని విధుల నుండి వెంటనే తొలగించడం జరిగిందని,తదుపరి ఇలాంటి అవినీతిని జరగకుండా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు.

# తోట రవి ఆధ్వర్యంలో జనసైనికుడు పెదమల్ల పండు కుటుంబానికి ఐదు లక్షలు చెక్ అందజేత



కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు కొయ్యలగూడెం మండలం పరింపూడి గ్రామంలో ఇటీవల కాలం అకస్మాత్తుగా అకాల మరణం చెందిన క్రియాశీలక జన సైనికుడు పెదమల్ల వీర వెంకట సత్యనారాయణ (పండు) కుటుంబానికి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వం ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఈరోజు మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ నుండి ప్రత్యేక టీం వచ్చి కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి ఆధ్వర్యంలో ఐదు లక్షల రూపాయలు చెక్ ను అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీను,మండల సెక్రెటరీ ఏపూరి సతీష్ ,ఉపాధ్యక్షులు చెప్పుల మధుబాబు, జోనల్ కమిటీ సభ్యులు చోడి పిండి సుబ్రహ్మణ్యం,సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీను, సరిపల్లి గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ తాడేపల్లి గోపి, పట్టణ కార్యదర్శులు మేడిన కన్నయ్య,చవ్వా రాము, సహాయ కార్యదర్శి మందపాటి రామకృష్ణ ,పడిందల నాని విజయ్ , జనసేన పార్టీ సీనియర్ నాయకులు శంకు మధుబాబు,నక్క బాబి, కొడపాక పాండు , అబ్బాదాసుల వేణు , మట్టా శీను,మెట్ట పూరి దుర్గ, బిల్లురి కిరణ్ , సాయి కిరణ్ ,ఆమెన్ రాజు, పోసిబాబు పాల్గొనడం జరిగింది.

# ఐడియల్ కంప్యూటర్ నందు ఏఐ టెక్నాలజీ ట్రైనింగ్...

కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12

కనిగిరి ఐడియల్ కంప్యూటర్ నందు ఏఐ టెక్నాలజీ 20వేల రూపాయల కోర్సును కేవలం 5000/-రూ. లకే నేర్పిస్తున్నామని డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.అర్హత: 14సంవత్సరాల పైన వారందరూ శిక్షణకు అర్హులు అని.శిక్షణ కాలం 45 రోజులని,శిక్షణానంతరం ప్రతి విద్యార్థికి %×ూా% సర్టిఫికెట్ ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగాలు మొత్తం ఏఐ టెక్నాలజీ దే అని కనుక ఇప్పుడే %ూా×% టెక్నాలజీని నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరినారు.అడ్మిషన్లు జరుగుచున్నవని,క్లాసులు 15/9/25 సోమవారం నుంచి అని తెలిపారు.పూర్తి వివరాలకై ఐడియల్ కంప్యూటర్స్, 9441126340 సంప్రదించాలని ఆయన కోరినారు.

# ఆయుధ డిపో ఏర్పాటుపై నౌకాదళ అధికారులతో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమావేశం.

ఏలూరు,స్వర్ణ సాగరం

పోలవరం నియోజకవర్గంలో రెండు వేల కోట్లతో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో ఈరోజు నేవీ అధికారులతో ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో సమావేశం జరిగింది,సమావేశంలో పాల్గొన్న ఎంపీ,ఈ ప్రాజెక్టు కోసం జీలుగుమిల్లి ప్రాంతంలో స్థల పరిశీలన కూడా చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రాజెక్టు పురోగతిపై నౌకాదళ అధికారులను ప్రశ్నించారు,నేవీ అధికారులు మాట్లాడుతూ జీలుగుమిల్లి ప్రాంతంలో మూడు గ్రామాల పరిధిలో 1166 ఎకరాలు గుర్తించామని, భూసేకరణ పూర్తయితే త్వరలోనే పనులు మొదలుపెడతామని,10 ఏళ్లలో ఇది పూర్తి అవుతుందని సమాధానం ఇచ్చారు,ఈ సమయంలో జోక్యం చేసుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలు,గతంలో పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ సమయంలో వచ్చిన ఇబ్బందులను నేవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, నిర్వాసితుల సమస్యల పరిష్కారం, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు మొదటగా ప్రాధాన్యత ఇవ్వాలనీ నౌకాదళ అధికారులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు,నౌకాదళ అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత విలేఖరులతో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్,వెనుకబడ్డ మారుమూల ప్రాంతాలు కూడా పట్టణాలతో సమంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో పట్టుబట్టి పోలవరం ప్రాంతానికి ఈ నేవీ ఆర్మ్స్ డిపో ప్రాజెక్టును తీసుకువచ్చానన్నారు, కాకినాడ, విశాఖ తీర ప్రాంతం ఇక్కడికి దగ్గరగా ఉండటం వల్ల కూడా కేంద్రం తమ ప్రతిపాదనను ఆమోదించిందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, అపోహలు వీడి స్థానిక ప్రజలంతా సహకరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు,ఈ ప్రాజెక్టు వల్ల ప్రారంభంలో 500 నుంచి 1000 మందికి భవిష్యత్తులో 2000 మందికి స్థానికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీ చెప్పారు, స్థానిక యువతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నైపుణ్య శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు కూడా చేస్తామని అన్నారు,



దాదాపు రెండు వేల మంది నేవీ సిబ్బంది ఇక్కడ పని చేస్తారని అధికారులు తమకు చెప్పారని, స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు, హొటళ్ల వంటివి రావడంతో భవిష్యత్తులో ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 10 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు, ప్రతిష్టాత్మకమైన “కేంద్రీయ విద్యాలయం” సంస్థను కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తారని నేవీ అధికారులు చెప్పారన్నారు, ఈ ప్రాజెక్టు వల్లహాపర్యాటకం కూడా అభివృద్ధి అవుతుంది, నిర్మాణాలు ప్రారంభించినప్పటి నుంచే 60 శాతం మంది పనివారిని స్థానికంగానే తీసుకుంటామని నేవీ అధికారులు తమకు హామీ ఇచ్చారన్నారు, 1944 నుంచే దేశంలో ఆయుధ డిపోల ఏర్పాటు జరుగుతోందని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉంటాయనీ, విశాఖతో సహా దేశంలో అనేక ఆయుధ డిపోలు ఉన్నాయని ఇప్పటి వరకూ ఎటువంటి ప్రమాద ఘటనలు జరగలేదని ఎంపీ వివరించారు,నేవీ ప్రాజెక్టుకు భూమి కేటాయించే ప్రాంతంలో 400 నుంచి 500 నివాస గృహాలు ఉన్నాయని, వారికి వేరే చోట వసతి కల్పిస్తారనీ,ఆర్%%ఆర్ ప్యాకేజీ కింద 470 కోట్లు కేటాయిస్తున్నారనీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడినపోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, నిర్వాసితులకు పూర్తి న్యాయం చేశాకే పనులు ప్రారంభిస్తారని, త్వరలో గ్రామసభలు నిర్వహించి ప్రజల అంగీకారం తీసుకుంటామన్నారు,ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషివల్లే ఈ ప్రాజెక్ట్ పోలవరం ప్రాంతానికి వచ్చిందని చెబుతూ ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే బాలరాజు,జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి, పోలవరం నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే ఈ ప్రాంతంలోని ప్రజలు,యువత జీవన విధానం మారుతుందని ఎంపీ స్పష్టం చేశారు,ఈ ప్రాజెక్టును కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని ,రెండు వేల కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టు వెళ్లిపోతే పోలవరం నియోజవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఎంపీ తెలిపారు,నేవీ ప్రాజెక్టు ఈ ప్రాంతానికి రావటం పోలవరం నియోజకవర్గానికే కాకుండా ఏలూరు జిల్లాకి, రాష్ట్రానికి కూడా గర్వకారణం అని, దీనివల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభిప్రాయపడ్డారు,జీలుగుమిల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయేది డిపో మాత్రమే, తయారీ కర్మాగారం కాదని, ఎటువంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని మరోసారి కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ప్రజల్లో అపోహలు ఉంటే తొలగిస్తామని , మీడియా సహకరించి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు, అభివృద్ధిని అడ్డుకునే శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలను కోరుతున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు. నేవీ అధికారులతో జరిగినహాసమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాస రావు, కలెక్టర్ వెట్రిసెల్వి, నేవీ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# దళితవీర్ అవార్డ్ అందుకున్న నత్తం హరిబాబు

స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, దళిత బహుజన ఫ్రంట్ రాయలసీమ కో-ఆర్డినేటర్ నత్తం హరిబాబు గుంటూరులో ఘనంగా నిర్వహించిన మహోత్సవంలో ప్రతిష్టాత్మక లి“దళితవీర్ అవార్డ్ – 2025”లిను అందుకున్నారు. బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేడ్కర్ ఆలోచనలను తన జీవన విధానంగా స్వీకరించి, దళిత జాతి ప్రజలకు అండగా నిలుస్తూ, మానవ హక్కుల పరిరక్షణలో అంకితభా వంతో కృషి చేస్తూ వస్తున్న నత్తం హరిబాబును సత్కరించడం విశేషం. దళిత పల్లెవీరుడు చుందూరు కొమ్మెర్ల అనిల్ కుమార్ స్ఫూర్తితో ప్రతి సంవత్సరం అందజేస్తున్న ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు.గుంటూరులోని బ్రాడీపేట సీపీఎం కార్యాలయంలో సెప్టెంబర్ 10న జరిగిన లి“దళిత పల్లెవీరుల మహోత్సవం”లిలో రాష్ట్రవ్యాప్తంగా పలువురు నాయకులు పాల్గొని, మహోత్సవాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కలిసి నత్తం హరిబాబుకు అవార్డును అందజేశారు. ఈ



కార్యక్రమంలో మాట్లాడిన బక్కి వెంకటయ్య మాట్లాడుతూ :–“దళిత సమాజ హక్కుల కోసం అంకితంగా పనిచేస్తున్నవారిని గౌరవించడం సమాజానికి గర్వకారణం. నత్తం హరిబాబు వంటి జర్నలిస్టులు దళిత ఉద్యమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తున్నారు” అని అన్నారు.మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ :– “అంబేడ్కర్ భావజాలం ఆధారంగా పని చేస్తూ, దళితుల హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ ముందుండే హరిబాబు నిజమైన సామాజిక యోధుడు” అని అభిప్రాయపడ్డారు.డిపిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ :– “చుందూరు అమర వీరుల త్యాగ స్ఫూర్తి దళిత సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆ ఆలోచనలతోనే ఈ అవార్డును కొనసాగిస్తున్నాం” అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి మేళం భాగ్యరావు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు భూపతి సునీల్ కుమార్, డిపిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, కులవివక్ష వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రితో పాటు పలు సంఘాలకు చెందిన రాష్ట్ర నాయకులు పాల్గొని హరిబాబును అభినందించారు.నత్తం హరిబాబు అవార్డు స్వీకరిస్తూ మాట్లాడుతూ: – “ఈ గౌరవం వ్యక్తిగతంగా నాకు మాత్రమే కాకుండా, సమాజ హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికి. అంబేడ్కర్ చూపిన మార్గంలోనే నేను ముందుకు సాగుతాను. దళిత, బహుజన, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం మరింతగా కృషి చేస్తాను” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పలువురు కార్యకర్తలు, రాష్ట్ర నాయకులు హరిబాబును ఘనంగా అభినందించారు.

## పార్టీ కోసం కష్టపడండి - పార్టీ బలపడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### కనిగిరి పట్టణం,వార్డు కమిటీ, అనుబంధ సంఘాల ప్రకటించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 12.

పార్టీ కోసం కష్ట పడిన ప్రతి ఒక్కరికి తప్పకుండ గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో టౌన్ కమిటీ, వార్డు కమిటీలు, అనుబంధ సంఘాలను ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి తప్పకుండా గుర్తింపు వస్తుంది. కష్టపడిన వారికి ఎప్పుడూ తగిన గౌరవం లభిస్తుంది. పార్టీ బలపడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.గ్రామం మరియు వార్డు స్థాయి నుంచి బలమైన పార్టీ నిర్మాణం ఉంటేనే రాష్ట్రవ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ విజయ పథంలో దూసుకుపోతుంది అని అన్నారు.ఎమ్మెల్యే పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి వార్డులో నూతన కమిటీ క్రియాశీలకంగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, సీనియర్ నాయకులు , తెలుగు యువత, %దీజ, రాజ%, మైనారిటీ నాయకులు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పిల్లలకు అసెస్మెంట్ క్యాంప్



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు అవసరమైన ఉపకరణాల కోసం అసెస్మెంట్ క్యాంప్ శ్రీకాళహస్తి బాయ్స్ హై స్కూల్‌లో నిర్వహించబడింది.ఈ శిబిరానికి శ్రీకాళహస్తి, తోట్టంబేడు, ఏర్పేడు, బి.ఎన్. కండిగ, కేవీబీ పురం మండలాలకు చెందిన అనేక మంది దివ్యాంగుల విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. వైద్య నిపుణులు పిల్లల పరిస్థితులను పరిశీలించి, వారికి అవసరమైన ఉపకరణాలను గుర్తించారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా విద్యాధికారి (డిఈఓ), సమగ్ర శిక్ష ఏపీసీ, సహితి విద్య కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఎంఈఓలు శిబిరాన్ని పరిశీలించారు. వారు దివ్యాంగుల పిల్లల అవసరాలు, సౌకర్యాలు, అందజేయాల్సిన సహాయక పరికరాలపై సమగ్ర సమాచారం సేకరించారు.అలాగే ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి విచ్చేసిన సహితి విద్య ఉపాధ్యాయులు, దివ్యాంగుల పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొన్న అధికారులు %–% “ప్రతి దివ్యాంగ విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. విద్యతో పాటు అవసరమైన ఉపకరణాలు అందించడం ద్వారా వారికి మరింత సులభతరం అవుతుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధికారులు చేసిన కృషిని

## తవణంపల్లి మండలంలో క్రీడా పోటీలు

తవణంపల్లి, స్వర్ణసాగరం సెప్టెంబర్ 12:

చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో తవణంపల్లి మండల స్థాయి క్రీడా పోటీలు మరియు ఎంపికలు ఈ నెల 15వ తేదీ సోమవారం తవణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్నాయి. ఈ మేరకు మండల విద్యాశాఖాధికారులు మండల విద్యా శాఖ అధికారి హేమలత, ఎం.ఇ.ఓ–2 మోహన్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.



వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీలలో అథ్లెటిక్స్, కో–కో, కబడ్డీ, వాలీబాల్, యోగా, చెస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పోటీలు నిర్వహించబడనున్నాయి. మండలంలోని ప్రభుత్వ, సహాయ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు.సెప్టెంబర్ 15న అథ్లెటిక్స్, కో–కో, చెస్, యోగా విభాగాల పోటీలు జరుగుతాయి. కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలకు హాజరయ్యే విద్యార్థులు తమ సొంత పరికరాలు తీసుకొని రావాలని సూచించారు. పద్నాలుగు సంవత్సరాల లోపు వర్గంలో పాల్గొనేవారు 01–01–2012 తర్వాత జన్మించి ఉండాలి. పదిహేడు సంవత్సరాల లోపు వర్గంలో పాల్గొనేవారు 01–01–2009 తర్వాత జన్మించి ఉండాలి. ఈ రెండు వర్గాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు అర్హులు. ఈ వివరాలను మండల సమన్వయకర్త డాక్టర్ వై. లలిత (పిడి) తెలియజేశారు.

## మిథున్ రెడ్డి అరెస్టును కండించిన మాజీ మార్కెట్ చైర్మన్ నారే సోమశేఖర్

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.సెప్టెంబర్ 12



రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం బాధాకరమని బంగారుపాళ్యం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బంగారుపాళ్యం వైఎస్సాఆర్ పార్టీ మండల కన్వీనర్ నారే సోమశేఖర్ కండించారు శుక్రవారం మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ సంబంధం లేని లిక్కర్ కేసులో అనవసరంగా మిథున్ రెడ్డి ని ఇరికించి పెద్దారెడ్డి కుటుంబాన్ని బాధించడం బాధాకరమని ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన రోజున జైలుకు పోవడం రాష్ట్ర ప్రజలకు బాధాకరం అని పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ చిత్తూరు జిల్లా ప్రజలకు కుటుంబ సభ్యులు గా ఉంటారని ఎవరికీ ఏ ఆపద వచ్చిన పెద్దారెడ్డి కుటుంబం అన్నివిధాలా అండగా ఉంటుందని త్వరలోనే ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యం లా బయటికి వస్తారని నారే సోమశేఖర్ పత్రిక ముకంగా తెలిపారు

## యూరియా వినియోగంపై అవగాహన

పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్12.



మండల కేంద్రమైన పెళ్ళకూరులో శుక్రవారం వరి సాగులో యూరియా వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. యూరియా ఎక్కువగా వినియోగించడం వల్ల కలిగే నష్టాలను రైతులకు తెలియజేశారు. సేంద్రియ ఎరువుల వాడకంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని వెల్లడించారు. వరి సాగులో మూడు దశల్లో అతి తక్కువ మోతాదులో యూరియాను వినియోగించడం వల్ల సత్ఫలితాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ఏడిఏ నాగార్జునసాగర్, మండల వ్యవసాయ శాఖ అధికారి విజయభారతి, వివో ఏలు పుట్టయ్య, అశోక్ రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయం ఎదుట ఏపిటిఎఫ్ నిరసనలు

పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్12.



మండల కేంద్రమైన పెళ్ళకూరులోని రెవెన్యూ కార్యాలయం ఎదుట శుక్రవారం ఏపిటిఎఫ్ నాయకులు తమ డిమాండ్ల సాధన కోసం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈనెల 11 నుంచి 17 వరకు నిరసన వారంగా ఆ శాఖ ప్రకటించింది. పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, మెమో 57 ను తక్షణమే అమలు చేయాలన్నారు. 12వ పిఆర్సి కమిషన్ను నియమించి ఐ ఆర్ ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## డక్కిలి మండలంలో విద్యుత్ అంతరాయం



స్వర్ణ సాగరం ప్రతినిధి డక్కిలి

తిరుపతి జిల్లా డక్కలి మండలంలో విద్యుత్ అంతరాయం ఉందని ఏ. ఇ అశోక్ తెలియజేశారు. 33/11% సబ్ స్టేషన్లు నందు రెండవ శనివారం మరమ్మత్తులు కారణంగా ఉదయము 8 గంటల నుండి సాయంత్రం 2గంటల వరకు తాత్కాలిక విద్యుత్ అంతరాయం ఉంటుందని డక్కిలి మండలం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ అశోక్ తెలియజేశారు.కాబట్టి డక్కిలి మండల ప్రజలందరూ వారి గృహ అవసరాల నిమిత్తం నీటిని నిల్వచేసుకోవాల్సిందిగా తెలియజేశారు.డక్కిలి మండల ప్రజలు అందరూ కూడా సహకరించవలసినదిగా తెలియచేశారు.

## రైతులు యూరియా వినియోగం తక్కువగా వినియోగించాలి..!



డక్కిలి ఏ.వో శిరీష రెడ్డి.

స్వర్ణ సాగరం ప్రతినిధి డక్కిలి

తిరుపతి జిల్లా, డక్కిలి మండలం ఏ.వో పిల్లి శిరీష రెడ్డి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులకు యూరియా గురించి తెలియ చేయడం జరిగింది. రైతుల పొలాలలో నీరు ఎక్కువగా అవడం వలన వేసిన యూరియా మొక్కకు అందకుండా పక్క పొలానికి పోతుంది అందువలన రైతు ఒక ఎకరానికి ఒక బస్తా వేయవలసింది, నాలుగు బస్తాలు వేస్తున్నారు. అందువల్ల రైతులకు ఖర్చు ఎక్కువ అవుతుంది గవర్నమెంట్ నాను యూరియా నీళ్ల రూపం లో రైతులకు ఇవ్వడం జరుగుతుంది. ఆ నీళ్లతో పంటపై పిచికారి చేస్తే మొక్కలకు కావలసిన నత్రజని మొక్క అందించి అధిక దిగుబడి సాధించవచ్చు అదేవిధంగా రైతులు అందరూ నవధాన్యాలు చల్లుకోవాలి అవి చల్లుకోవడం వలన మొక్కకు కావలసిన 18 రకాల పోషక లు అందించి రైతులకు ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు సాధించే విధంగా నవధాన్యాల వేయడం వలన జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏ. పీ. సి.యన్. ఎఫ్ సిబ్బంది హాజరు కావడం జరిగింది. ఎం. సి ఆర్. ఏ.ఎస్ పెంచలయ్య, ఎల్ టు రజిని, ఎల్ త్రీ రమేష్ పాల్గొన్నారు.

## తవణంపల్లి కోదండరామస్వామి దేవాలయం ఆధునీకరణకు చర్యలు

తవణంపల్లె, స్వర్ణసాగరం సెప్టెంబర్-12:



రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీహరి జవహర్‌లాల్ ఐఏఎస్ని సచివాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీకి చెందిన డాక్టర్ సప్తగిరి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు విజ్ఞప్తులు చేశారు. డాక్టర్ సప్తగిరి ప్రసాద్ చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం, తవణంపల్లిలో గల కోదండ రామస్వామి దేవాలయం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా: దేవాలయం ఆధునీకరణ పనులు చేపట్టడం, ప్రహరీ గోడ నిర్మాణం, లడ్డు పోటు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ కిందిస్థాయి అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవాలయం నుంచి తొలగింపబడ్డ 16 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కూడా డాక్టర్ సప్తగిరి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై కూడా ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీహరి జవహర్‌లాల్ తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ సప్తగిరి ప్రసాద్ దేవాలయాల అభివృద్ధి, ఉద్యోగుల పునరుద్ధరణలో చూపిన స్పందనకు శ్రీహరి జవహర్‌లాల్కి కృతజ్ఞతలు తెలిపారు.’



## ఎట్టకేలకు తన లవ్ స్టోరీని బయటపెట్టిన శ్రియ..

### ఆ సినిమాలోని పాత్రకి ఆండ్రీ ఫుల్ భయపడ్డాడట

తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేని హీరోయిన్ శ్రియా శరణ్ , దాదాపు ఇరువై సంవత్సరాలుగా తన నటన, గ్లామర్, డాన్స్‌తో అభిమానులను అలరిస్తూ వస్తోంది. 2001లో ఇష్టం సినిమాతో తెరంగేట్రం చేసిన ఆమె, సంతోషం , నేనున్నాను , శివాజీ: ది బాస్ వంటి సూపర్ హిట్ చిత్రాలతో స్టార్‌డమ్ సంపాదించింది. ముఖ్యంగా రజనీకాంత్‌తో చేసిన శివాజీ ఆమె కెరీర్‌కు మేజర్ టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో విభిన్నమైన పాత్రలు పోషించి, పాన్%-%ఇండియా స్థాయిలో అభిమానులను సంపాదించారు. తాజాగా మిరాయ్ సినిమాలో ప్రేక్షకుల ముందుకు వచ్చి మరోసారి తన నటనతో మెప్పించారు. 'హను–మాన్' విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన తేజా సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన హై–బడ్జెట్ ఫాంటసీ యాక్షన్ మూవీ మిరాయ్ ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్ అందుకుంది. తేజా సజ్జా, మంచు మనోజ్, రితికా నాయక్, శ్రియా సరన్, జగపతి బాబు, జయరామ్ కీలక పాత్రల్లో నటించారు. యాక్షన్, ఫాంటసీ, ఎమోషన్ కలగలిపిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు క్రియేట్ చేసే అవకాశముందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మిరాయ్ టీం ది గ్రేట్ ఇండియన్ కపిల్ శర్మ షో లో పాల్గొంది. ఇందులో శ్రియా సరన్, జగపతి బాబు, తేజా సజ్జా, రితికా నాయక్ సరదా సంభాషణలు, డ్యాన్స్ స్టెప్స్‌తో షోకు జోష్ తెచ్చారు. ముఖ్యంగా జగపతి బాబు చేసిన కామెంట్స్‌తో నవ్వులు పూశాయి. ఈ సందర్భంగా శ్రియా తన ప్రేమకథను తొలిసారి షోలో వెల్లడించారు. ఒకసారి మాల్దీవుల ట్రిప్‌కి ఒంటరిగా వెళ్లినప్పుడు రష్యా టెన్నిస్ ప్లేయర్ ఆండ్రీ కోశ్చీవ్ తో పరిచయం ఏర్పడిందని, అక్కడినుంచి వారి బంధం మొదలైందని తెలిపారు.అనుకున్న డేట్ కాకుండా పొరపాటున వేరే డేట్‌కి ఫ్లైట్ బుక్ చేయడంతో ఫ్రెండ్స్‌తో పాటు కాకుండా తాను ఒంటరిగా వెళ్లాల్సి వచ్చిందట. ఆ సమయంలో ఆండ్రీ పరిచయం కావడం, మొదటి పరిచయం నుంచే ఇద్దరి మధ్య అడ్వెంచరస్ జర్నీ మొదలైందని చెప్పుకొచ్చింది. ఆసక్తికరంగా, ఆండ్రీ మొదటగా నేను నటించిన దృశ్యం చూశారు. ఆ సినిమాలోని పాత్ర చూసి మొదట భయపడ్డప్పటికీ, తర్వాత ప్రేమ బలపడిందని చెప్పారు. 2018లో వీరిద్దరూ వివాహం చేసుకోగా, 2021లో పాప రాధ పుట్టింది. ప్రస్తుతం ఆండ్రే వ్యాపార రంగంలోనూ రాణిస్తున్నారు.

## విజయ్ దేవరకొండతో రష్మిక ఎంగేజ్‌మెంట్.. స్పందించిన హీరోయిన్!



టాలీవుడ్‌లో కొన్నేళ్లుగా ఈ జంటపై రూమర్స్ ఏదో ఒక సందర్భంలో వినిపిస్తూనే ఉన్నాయి. వీళ్లిద్దరు ఎక్కడా కనిపించినా సోషల్ మీడియా కోడై కూస్తోంది. ఈ జంట డేటింగ్‌లో ఉన్నారంటూ ఇప్పటికే పలుసార్లు కథనాలొచ్చాయి. ఇంతకీ ఆ జంట ఎవరని అనుకుంటున్నారా? టాలీవుడ్ ఇండస్ట్రీలో రొమాంటిక్ లవ్ బర్డ్స్‌గా పేరున్న రష్మిక, విజయ్ దేవరకొండ. ఇప్పటి వరకు ఈ జంటపై డేటింగ్ రూమర్స్ మాత్రమే వచ్చాయి. వీటిపై ఇద్దరిలో ఏ ఒక్కరూ కూడా స్పందించలేదు. అయితే ఈ సారి ఏకంగా వీరిద్దరికి ఎంగేజ్‌మెంట్ అయిందని కథనాలొచ్చాయి. ఇటీవల సైమా ?అవార్డుల వేడుకలకు హాజరైన రష్మిక చేతికి ఉంగరం కనిపించడంతో రూమర్స్ మొదలయ్యాయి. దీంతో హీరోయిన్ రష్మిక తన చేతి వేలి ఉంగరంపై క్లారిటీ ఇచ్చింది. అది కేవలం నా సెంటిమెంట్ ఉంగరమని.. తాను నిశ్చితార్థం చేసుకుంటే అందరికీ చెప్తానని తెలిపింది. కాగా.. ఈ ఏడాది ఛావా, కుబేర సినిమాలతో సూపర్ హిట్ కొట్టిన రష్మిక మందన్నా ప్రస్తుతం బాలీవుడ్ సినిమాల్లో నటిస్తోంది.

## మిరాయ్ హీరోయిన్‌కు ఈ స్టార్ హీరోతో రొమాన్స్ చేయాలనుందట!



విశ్వక్‌సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది రితికా నాయక్. ఈ ఢిల్లీ బ్యూటీ ఆ తర్వాత నాని నటించిన హాయ్ నాన్నలో అతిథి పాత్రలో మెరిసింది. తాజాగా తేజ సజ్జా హీరోగా నటించిన ఫాంటసీ డ్రామా మిరాయి సినిమాతో మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది. ఈ చిత్రం బాక్సాపీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంటోంది. కాగా రితికా నాయక్ మిరాయి ప్రమోషన్స్‌లో తనకు సిల్వర్ స్క్రీన్‌పై ఎవరితో రొమాన్స్ చేయాలనుందో చెప్పేసింది. తాను అల్లు అర్జున్‌ను ఎంతో అభిమానిస్తానని చెప్పిన రితికా నాయక్.. నాకైతే అల్లు అర్జున్‌తో కలిసి నటించాలని ఉంది. సినిమా ఎలాంటిదైనా.. ఏ పాత్రైనా నాకు ఒకే.. అందులో నటించే అవకాశమొస్తే చాలని అంటూ తన మనసులో మాట చెప్పేసింది. ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. అప్పుడే సిల్వర్ స్క్రీన్‌పై అల్లు అర్జున్, రితికా నాయక్ కాంబోను ఊహించేసుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు. మరి రానున్న రోజుల్లో ఈ ఇద్దరి కాంబోలో సినిమా వచ్చే అవకాశం లేకపోలేదంటున్నారు సినీ జనాలు. రితికా నాయక్ మరోవైపు రెండు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో తెలుగు, తమిళ బైలింగ్యువల్ ప్రాజెక్ట్ డ్యుయెట్ ఒకటి. కాగా వరుణ్ తేజ్ హీరోగా నటిస్తోన్న %ు%15 కూడా ఈ భామ ఖాతాలో ఉంది. ఈ రెండు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి.

## బాహుబలి తర్వాత ఆ సినిమానే..

### - రామ్ గోపాల్ వర్మ ట్వీట్

తేజ సజ్జా హీరోగా వచ్చిన లేటేస్ట్ పాన్ ఇండియా చిత్రం మిరాయ్. కార్తీక్ ఘట్టమనేని డైరక్షన్‌లో వచ్చిన ఈ సినిమా ఇవాళే థియేటర్లలో విడుదలైంది. మంచు మనోజ్ విలన్ పాత్రలో కనిపించిన ఈ చిత్రంపై రిలీజ్‌కు ముందే భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఫ్యాన్స్ ఊహించినట్లుగానే మొదటి షో నుంచే మిరాయ్‌కు పాజిటివ్ టాక్ వస్తోంది. తేజ సజ్జా ఖాతాలో హనుమాన్ లాంటి సూపర్ హిట్ ఖాయమని అంటున్నారు. ఈ నేపథ్యంలో టాలీవుడ్ సంచలన డైరెక్టర్ రాం గోపాల్ వర్మ ఆసక్తికర ట్వీట్ చేశారు. మిరాయ్ లాంటి బిగ్ హిట్ అందించిన తేజ సజ్జా, కార్తీక్ ఘట్టమనేని, టీజీ విశ్వప్రసాద్‌కు కంగ్రాట్స్ తెలిపారు. బాహుబలి తర్వాత ఏ సినిమాకు ఇంత ఏకపక్షంగా ప్రశంసలు రాలేదని పోస్ట్ చేశారు. వీఎఫ్ఎక్స్‌తో పాటు కథనం కూడా.. రెండు హాలీవుడ్ రేంజ్‌లో ఉన్నాయని ఆర్జీవీ కొనియాడారు. ఇది చూసిన టాలీవుడ్ సినీ ప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





## 'కాంత' సినిమా విడుదల వాయిదా..




మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, భాగ్య శ్రీ బోర్సే కాంబోలో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 1950 మద్రాస్ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతోంది. దీనిని స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 12న విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది. తాజాగా, మూవీ మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటిస్తూ ట్విట్టర్ ద్వారా ఓ కీలక నోట్ రిలీజ్ చేశారు. "మా ప్రియమైన ప్రేక్షకులందరికీ నమస్కారం. కాంత టీజర్ విడుదలైన రోజు నుంచి మీరు చూపించిన ప్రేమ, ఆప్యాయం, మద్దతు మమ్మల్ని ఎంతో హత్తుకుంది. అది మాకు చాలా విలువైనది. మా చిత్రానికి సంబంధించి మీకు మరింత మెరుగైన అనుభూతి ఇవ్వాలనుకుంటున్నాం. 'కొత్త లోక' ఘన విజయంతో, చంద్ర బాక్సాఫీసులో దూసుకెళ్తూ కొనసాగాలని మేము కోరుకుంటున్నాం. అదే ఉత్సాహంతో, మిమ్మల్ని మరో అద్భుతమైన సినీ ప్రయాణంలోకి తీసుకెళ్లే ప్రత్యేక అనుభూతిని మేము సిద్ధం చేస్తున్నాం. ఆ దృష్ట్యా మా చిత్రం 'కాంత' విడుదల వాయిదా పడిందని మీకు తెలియజేస్తున్నాం. కొత్త రిలీజ్ తేదీని త్వరలోనే ప్రకటిస్తాము. అంతవరకు మాకు ఇలానే అండగా నిలుస్తారని ఆశిస్తున్నాము. త్వరలోనే మీ అందరినీ థియేటర్లలో కలవాలని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నాము" అని రాసుకొచ్చారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న దుల్కర్ అభిమానులు, సినీ ప్రియులు తీవ్ర నిరాశ చెందుతున్నారు.